RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

నల్గొండ హైదరాబాద్ సంపుటి : 4. సంచిక :237 శుక్రవారం 15 మే 2026 పేజీలు 8 వెల: రూ.1.00 epaper.manasakshi.in

## ఇంటర్ విద్యా విధానంలో మార్పులు

### ఫస్టియర్ నుంచే ప్రాక్టికల్ పరీక్షలు మార్పులకు సిద్ధం అవుతున్న బోర్డు



హైదరాబాద్: ఇంటర్ విద్యా విధానంలో తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యామండలి కీలక మార్పులు చేపట్టేందుకు సిద్ధమైంది. 2026-27 విద్యా సంవత్సరం నుంచి కొత్త విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. విద్యార్థుల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్, కాన్సెప్ట్ ఆధారిత అభ్యాసం పెంచడమే లక్ష్యంగా ఈ మార్పులు చేసింది. కొత్త విధానంలో సైన్స్, మ్యాథ్స్, భాషా విభాగాల్లో పరీక్షల సరళి, మార్కుల విధానం, ప్రాక్టికల్స్ నిర్వహణలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఇప్పటి వరకు ఇంటర్ సెకండియర్‌లో మాత్రమే ప్రాక్టికల్స్ నిర్వహించగా, కొత్త విధానంలో ఇంటర్ ఫస్టియర్ నుంచే ప్రాక్టికల్స్ ప్రవేశపెట్టనున్నారు. ప్రత్యేకంగా ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ విభాగాల్లో ఫస్టియర్ విద్యార్థులకు కూడా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు.



## కేరళ సీఎంగా విడి సతీశన్

### ఉత్కంఠకు తెరదించిన కాంగ్రెస్

### పదరోజుల కసరత్తు అనంతరం ప్రకటన

తిరువనంతపుర: కేరళ సీఎం పోస్టుపై ఉత్కంఠ వీడింది. ఆ రాష్ట్రానికి తదుపరి సీఎంగా వీడీ సతీశన్ ను కాంగ్రెస్ అధిష్ఠానం ఎంపిక చేసింది. ఈ పదవి కోసం కె.సి.వేణుగోపాల్, రమేశ్ చెన్నితాల నుంచి గట్టి పోటీ ఎదురైంది. చివరకు సతీశన్‌నే ముఖ్యమంత్రి పదవి వరించింది. గత నెలలో జరిగిన కేరళ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ విజయం సాధించింది. మొత్తం 140 స్థానాల్లో పోటీపడిన ఈ కూటమి 102 చోట్ల విజయం సాధించింది. అయితే ముఖ్యమంత్రి పదవికి పోటీ ఎక్కువగా ఉండటంతో సతీశన్ ఎంపికకు అధిష్ఠానం పది రోజుల సమయం తీసుకోవడం గమనార్హం.

**ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధికి మద్దతుగా విస్తృతంగా ప్రచారం చేసిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్‌కు అధికార బాధ్యతలు అప్పగించారని వ్యాఖ్యానించారు.**





ప్రభుత్వం 2024 ఫిబ్రవరిలో 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (తప్పడు మార్గాల నివారణ) చట్టం'ను ఆమోదించినప్పటికీ, పెద్ద కుంభకోణాలు వెలుగు చూసిన తర్వాత, 2024 జూన్ వరకు దాని నోటిఫికేషన్‌ను కేంద్రం ఆలస్యం చేసిందన్నారు. కాగా, తెలంగాణ ముఖ్యమంత్రిగా, విద్యార్థులకు, తల్లిదండ్రులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక హామీ ఇచ్చారు. నీట్రద్దునేపథ్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దనిభరోసానిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి విద్యార్థికి, వారి కుటుంబానికి అండగా నిలుస్తుందని హమీనిచ్చారు.

# నీట్-యూజీ2026 రద్దు...

### మోడీ హయాంలోనే 93 పేపర్లు లీక్

### ఆందోళనలో రెండు కోట్ల మంది విద్యార్థులు

### కేంద్రం తీరుపై ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ఆగ్రహం

### మోడీ సర్కార్ ఫెయిల్


హైదరాబాద్: నీట్-యూజీ2026 రద్దు... మోడీ ప్రభుత్వ నియంతృత్వ... నిరంకుశ నిర్ణయమని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వఏకపక్షరద్దుతో యువత భవితవ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. గతపదేండ్లుగాప్రధాని మోడీ హయాంలో93పేపర్లు లీక్ అయ్యాయని ఆగ్రహంవ్యక్తం చేశారు. దీంతో రెండు కోట్ల మంది విద్యార్థులు ఆందోళన చెందుతు న్నారని అన్నారు. పేపర్ లీక్ జరిగితే కనీసం సంబంధిత మంత్రిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ముఖ్యమంత్రి విమర్శించారు. నీట్ రద్దు.. దేశ ప్రజలను తీవ్ర దిగ్భ్రాం÷-రతికి గురి చేసిన పెద్ద నోట్ల రద్దు వంటిదేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత, నిర్లక్ష్యపూరితమైన ఈ నిర్ణయం దేశ యువత భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసిందన్నారు. వ్యవస్థీకృతంగా పేపర్ లీక్‌లు, ప్రభుత్వ వైఫల్యాలు దేశ యువతను తీవ్ర అనిశ్చితి, నిరాశలోకి నెట్టాయని చెప్పారు. తీవ్ర ఒత్తిడిలో సంవత్సరాల తరబడి కష్టపడి చదువుకున్న విద్యార్థుల కలలు మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం కల్లలయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంతోమంది విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి, కొంతమంది పేరెంట్స్ నగలు అమ్మి తమపిల్లలనునీట్ ఎగ్జామ్ కు ప్రిపేర్ చేయించారని... వారి ఆశలన్నీగల్లంతవడంబాధాకరమన్నారు. 2019 నుండి 15 రాష్ట్రాల్లో ప్రధాన నియామక పరీక్షల పేపర్లు లీక్ అయినా, ఒక్క కేంద్ర మంత్రి కూడా రాజీనామా చేయలేదని గుర్తు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలే ఈ లీక్‌లకు ప్రధాన కేంద్రాలుగా మారాయని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. గుజరాత్ రాష్ట్రంలోనే 14 పేపర్లు లీక్ అయ్యాయన్నారు. 2014 మే నెలలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి, భారతదేశంలోని ప్రభుత్వ పరీక్షా వ్యవస్థలో వ్యవస్థీకృత లోపాలు బహిర్గతమయ్యాయని చెప్పారు. కాంగ్రెస్ విడుదల చేసిన 'ది పేపర్ లీక్ డెకేడ్' శ్వేతపత్రం ప్రకారం, కేంద్ర, రాష్ట్ర పరీక్షలలో 93 పేపర్ లీక్ ఘటనలుజరిగాయని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. వీటివల్ల సుమారు 2 కోట్ల మంది విద్యార్థులు ప్రభావితమయ్యారని చెప్పారు. 2024లో కేవలం ఎనిమిది వారాల్లోనే నాలుగు ప్రధాన జాతీయ పరీక్షలు రద్దయ్యాయని తెలిపారు. నీట్-యూజీ (24 లక్షల మంది అభ్యర్థులు), యుజిసి-నెట్ఎ (9 లక్షలు), సిఎస్ఐఆర్-నెట్, నీట్-పిజిరద్దుఅయినట్టు గుర్తు చేశారు. 2024లో ఉత్తరప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష (16 లక్షల మంది మహిళలతో సహా 48 లక్షల మంది అభ్యర్థులు) కూడా కొన్ని రోజుల్లోనే రద్దైందని, ప్రధాని సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో 14 ప్రధాన లీక్‌లు జరిగాయన్నారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా వంటి ఇతర బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా ఈ కుంభకోణాల జాబితాలో ఉన్నాయని తెలిపారు.

## నేడు బండి భగీరథ్ బెయిల్ పిటీషన్ విచారణ

**వారం రోజులకు వాయిదా వేసిన కోర్టు**

**బెయిల్‌పై నేడు తీర్పు ఇవ్వనున్న హైకోర్టు**


2లో..






2లో

## పీఎంజే జ్యువెలరీ షాపు దోపిడీ కేసు



3లో

**మాది రైతు పక్షపాతి ప్రభుత్వం**

**యాసంగిలో రైతులు పండించిన చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొంటాం**

**ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొన్నాం**

**రూ.4600 కోట్లు రైతుల ఖాతాలో వేశాం**

**రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వెల్లడి.**

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం




## మరోమారు తెరపైకి ఫార్ములా కేసు

**కెటిఆర్ తదితరులకు ఎసిబి నోటీసులు**

**జూలై 31న విచారనకు రావాలని ఆదేశాలు**

హైదరాబాద్:తెలంగాణలో సంచలనం రేపిన ఫార్ములా-ఈ రేస్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు పలువురు కీలక అధికారులకు ఏసీబీ ప్రత్యేక కోర్టు సమన్లు జారీ చేసింది. జూలై 31వ తేదీన విచారణకు వ్యక్తిగతంగా హాజరు కావాలని కోర్టు ఆదేశాలు జారీ చేయడంతో రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి నోటీసులు జారీ చేసింది. ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ కోర్టు సమన్లు జారీ చేసింది. ఆయనతో పాటు ఏ2గా ఉన్న ఐఏఎస్ అధికారి అర్విందకుమార్, ఏ3 హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఏ4 స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వర్‌రావుకు సమన్లు జారీ అయ్యాయి. జులై 31న విచారణకు రావాలని కోర్టు ఆదేశించింది.



## చివరిగింజ వరకు కొంటాం

**రూతులకు మంత్రి ఉత్తమ్ హామీ**

**పొంగులేటితో కలసి పాలేరు ధాన్యం కనుగోళ్లు పరిశీలన**

ఖమ్మం:రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో వరి రైతులు ఎవరూ అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. గురువారం కూసుమంచి మండలం పాలేరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. ట్రాన్స్‌పోర్ట్, హమాలీల విషయంలో కొంత ఇబ్బంది ఉందని చెప్పుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ఆ సమస్యను ప్రభుత్వం పరిష్కారింస్తోందని పేర్కొన్నారు.

## ఢిల్లీ మద్యం కేసు

### సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం తీవ్రంగా పరిగణిచిన ఢిల్లీ హైకోర్టు




హైదరాబాద్: ఢిల్లీ మద్యం విధానం కేసుకు సంబంధించి న్యాయవ్యవస్థపై సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఢిల్లీ హైకోర్టు తీవ్రంగా పరిగణించింది. న్యాయమూర్తులను, కోర్టు విచారణలను కించపరిచేలా వ్యవహరిస్తున్నారంటూ ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ సహా పలువురు ఆప్ నేతలపై కోర్టు ధిక్కార చర్యలకు ఉపక్రమించింది. ఈ మేరకు జస్టిస్ స్వర్ణకాంత శర్మ గురువారం కీలక ఉత్తర్వులు జారీ చేశారు. న్యాయపరమైన అంశాలను కోర్టులో ఎదుర్కోవాల్సింది పోయి, వాటిని సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి తీసుకెళ్లి.. న్యాయవ్యవస్థపై వ్యతిరేకతను పెంచేలా ప్రచారం చేస్తున్నారని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తనపై, న్యాయస్థానంపై అత్యంత హేయమైన, కోర్టు ధిక్కారపూరితమైన అంశాలను ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేస్తున్నారని జస్టిస్ స్వర్ణకాంత శర్మ పేర్కొన్నారు. ే

# అల్పపీడనంతో కోస్తాంధ్ర, రాయలసమీాల్లో వర్షాలు

**16 నాటికి అండమాన్‌లోకి నైరుతి ప్రవేశం**

విశాఖపట్నం: నైరుతి బంగాళాఖాతం– పశ్చిమ మధ్య బంగాళాఖాతం సమీపంలో అల్పపీడనం కొనసాగుతోందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఇదే ప్రాంతంలో సముద్ర మట్టానికి 5.9 కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని పేర్కొన్నారు. దీని ప్రభావంతో రాగల 48 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమ, యానాంలో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు, గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశముందని తెలిపారు. నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయని, ఈనెల 16 నాటికి దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ నికోబార్ దీవులను తాకే అవకాశముందన్నారు. నైరుతి రుతుపవనాలు ఈ నెల 16నాటికి దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ సముద్రం, అండమాన్ నికోబార్ దీవుల ప్రాంతంలో ప్రవేశించే అవకాశం ఉన్నదని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం బుధవారం తీవ్ర అల్పపీడనంగా మారిందని పేర్కొన్నది. గురువారం నుంచి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నదని వెల్లడించింది. ఈనెల 22 వరకు భానుడు తన ప్రతాపాన్ని చూపుతాడని హెచ్చరించింది. గడిచిన 24 గంటల్లో నిజామాబాద్‌లో అత్యధికంగా 44.5 డిగ్రీలు, జగిత్యాల జిల్లా బీర్పూర్‌లో 44.4, కామారెడ్డి జిల్లా బిచ్కుందలో 44.2, సిద్దిపేట జిల్లా కోహెడలో 43.9, నిర్మల్ జిల్లా దస్తూరాబాద్‌లో 43.8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వివరించింది.

## పీఎంజే జ్యువెలరీ షాపు దోపిడీ కేసు

కరీంనగర్: కరీంనగర్ పట్టణంలోని పీఎంజే జ్యువెలరీ షాపులో కాల్పులు జరిపి.. నగలు దోపిడీకి పాల్పడింది సుభోద్ సింగ్ గ్యాంగ్ అని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రఘునాథ్ కర్మాకర్ అలియాస్ జరిగాసింగ్ అని చెప్పారు. గురువారం కరీంనగర్‌లో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సీపీ గౌస్ ఆలం విలేకర్లతో మాట్లాడుతూ ఈ దోపిడీకి సంబంధించిన వివరాలను వెల్లడించారు. మొత్తం 161.4 తులాల బంగారు ఆభరణాలను ఈ గ్యాంగ్ దొంగతనం చేసిందని వివరించారు. మొత్తం వీటి విలువ రూ. 82 లక్షలు ఉంటుందన్నారు. బిహార్‌కు చెందిన సుభోద్ గ్యాంగ్‌కి.. గోల్డెన్ తీఫ్‌గా పేరుందని గుర్తు చేశారు. పీఎంజే జ్యువెలరీ షాపులో ముందుగా రెక్కీ నిర్వహించి.. అనంతరం ఈ దోపిడీని ఈ గ్యాంగ్ చేసిందన్నారు. జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ సరిహద్దుల్లోని మెహతాబ్ వద్ద ఈ ముఠా సెల్ ఫోన్, సిమ్స్ కొనుగోలు చేసినట్లు తమ విచారణలో వెల్లడైందన్నారు. ఖమ్మం, సిద్ధిపేట, పెద్దపల్లి, కరీంనగర్‌లలో బంగారు షాపులపై ఈ గ్యాంగ్ రెక్కీ నిర్వహించిందని చెప్పారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు జాగీరా సింగ్ సహా ప్రద్యుమన్, మెహతాబ్ ఖాన్‌లను అరెస్ట్ చేశామని సీపీ తెలిపారు. వీరు నకిలీ ఆధార్, నకిలీ బైక్ నెంబర్లు, నకిలీ పేర్లతో తిరుగుతూ ఈ దోపిడీలకు పాల్పడతారని సీపీ గౌస్ ఆలం వివరించారు. రెండు నెలల ముందు ఈ గ్యాంగ్ తెలంగాణకు వచ్చిందని సీపీ గౌస్ ఆలం వివరించారు. ముగ్గురు నిందితులను పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మీడియాకు చూపించారు. నిందితులను 12 రోజుల పాటు దోపిడీ దొంగల కేసులో పోలీసులు ఆపరేషన్ నిర్వహించారు. బంగారం దోపిడీ కేసులో సుబోధ్ సింగ్ ప్రధాన నిందితుడు అని పోలీసులు తెలిపారు. దోపిడీ తర్వాత రైలు, బస్సు ద్వారా తప్పించుకునేందకు ప్రయత్నించారు. దోపిడీకి రెండు నెలల క్రితమే రెక్కీ నిర్వహించారని పేర్కొన్నారు. ఈ గ్యాంగ్‌పై పలు రాష్ట్రాల్లో కేసులు ఉన్నాయి. బీహార్, పశ్చిమ బెంగాల్ ఝార్ఖండ్ రాష్టాల్లో సుబోధ్ సింగ్ ముఠా చోరీలకు పాల్పడిందన్నారు. చాకచక్యంగా నిందితులను పట్టుకున్న పోలీసులను సీపీ అభినందించారు. పిస్టల్స్‌తో వచ్చిన ఐదుగురు దొంగలు.. సిబ్బందిపై కాల్పులు జరిపి సుమారు కిలోన్నరకుపైగా బంగారం ఎత్తుకెళ్లారు. దొంగలు జరిపిన కాల్పుల్లో షాపు సేల్స్ మేనేజర్ ముస్తాక్ అలీతో పాటు సిబ్బంది కమల్, మధుకర్, సెక్యూరిటీ గార్డు రాజేశ్ తీవ్రంగా గాయపడ్డారు. షాపులోకి ఎంటరైన ఐదు నిమిషాల్లోనే పని ముగించుకున్న దొంగలు.. బయటికి పరుగెత్తి పల్సర్, అపాచీ బైక్‌లపై పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు పది నిమిషాల్లోనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడిన సిబ్బందిని ఆస్పత్రికి తరలించారు. సీసీ ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. ఎంపీ బండి సంజయ్ ఆఫీస్, జిల్లా జడ్జి ఇంటికి సమీపంలోనే సినీ ఫక్కీలో భారీ చోరీ జరగడంతో తీవ్ర కలకలం రేగింది.

## గార్జేజీ స్టేషన్‌లో జెసిబి వాహనాలు



విజయవాడ: విజయవాడ అజిత్‌సింగ్ నగర్‌లోని గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్‌లో 5 జేసీబీ వాహనాలను విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్(వీఎంసీ) ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. సెంట్రల్ నియోజకవర్గంలో గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్‌లో జేసీబీ వాహనాల ప్రారంభం ఆనందదాయకమని అన్నారు. గతంలో ఈ ప్రాంత వాసులు అనేక సమస్యలతో ఇబ్బంది పడేవారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎమ్మెల్యే బోండా ఉమా.. నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తున్నారని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి కారణం ఎమ్మెల్యే ఉమా అనడంలో అతిశయోక్తి లేదన్నారు. డ్రైనేజ్‌లు, రోడ్లను సుందరీకరణగా తీర్చిదిద్దామన్నారు. గత ప్రభుత్వంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో చిన్న పనులు కూడా జరగలేదని విమర్శించారు. గ్రేటర్ విజయవాడ అభివృద్ధి కోసం ఎమ్మెల్యేతో సమన్వయం చేసుకుని ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. జేసీబీ యాజమాన్యానికి ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్లమెంట్ సభ్యులు నిరంతరం కేంద్రం నుంచి నిధులు తెస్తున్నారని ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వరరావు తెలిపారు. ప్రధాని, సీఎం.. ప్రతినెల స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొంటూ ప్రత్యేక దృష్టి పెడుతున్నారన్నారు. గతంలో చెత్తా చెదారంగా ఉన్న ఈ ప్రాంతాన్ని టీడీపీ ప్రభుత్వం.. చెత్త నుంచి సంపద సృష్టించే దిశగా మారుస్తోందని అన్నారు. విజయవాడ నగర అభివృద్ధి ఎంపీ కేశినేని శివనాథ్ కృషికి నిదర్శనమన్నారు. రూ.23 కోట్ల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. అధికారం అలంకారం కాదని.. ఒక బాధ్యత అని బోండా ఉమా మహేశ్వరరావు పేర్కొన్నారు.

# నేడు బండి భగీరథ్ బెయిల్ పిటిషన్ విచారణ



హైదరాబాద్: బండి భగీరథ్ ముందస్తు బెయిల్ పిషటన్‌పై విచారణనను హైకోర్టు వెకేషన్ బెంచ్ వారం రోజులకు వాయిదా వేసింది. నిందితుడు బండి సాయి భగీరథ్ తరపు న్యాయవాది హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా.. హైకోర్టు విచారణ వారం రోజులు వాయిదా వేసింది. భగీరథ్ దాఖలు చేసిన ముందస్తు, మధ్యంతర బెయిల్ పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో గురువారం సుదీర్ఘ విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, మధ్యంతర బెయిల్‌పై నిర్ణయాన్ని శుక్రవారానికి వాయిదా వేయగా, ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను వారం రోజుల పాటు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కీలక అంశాలను లేవనెత్తారు. కరీంనగర్‌లో బాధితురాలిపై తప్పుడు కేసు నమోదు చేశారని కోర్టుకు తెలిపారు. బాధితురాలి తల్లి పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన సమయంలో, కరీంనగర్ పోలీసులకు సమాచారం ఇచ్చి కేసు నమోదు చేశారని వివరించారు. నిందితుడు కేంద్ర మంత్రి కుమారుడు కావడంతో ఈ కేసులో సాక్ష్యాధారాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని పీపీ వాదించారు. అయితే, దీనిపై స్పందించిన హైకోర్టు.. 'ప్రతిసారీ నిందితుడు కేంద్ర మంత్రి కుమారుడని పదే పదే చెప్పాల్సిన అవసరం లేదు' అని వ్యాఖ్యానించింది. భగీరథ్ తరపున అడ్వకేట్ కృష్ణకాంత్ తన వాదనలు వినిపిస్తూ.. ఈ కేసులో భగీరథ్‌పై 'పోక్సో' చట్టం వర్తించదని, ఇందుకు సంబంధించి పూర్తి ఆధారాలను కోర్టుకు సమర్పించామని తెలిపారు. యువతి మైనర్ అనే నెపంతో విచారణకు వెళ్లే సమయంలో భగీరథ్‌ను అరెస్ట్ చేసే అవకాశం ఉందని, అందుకే బెయిల్ పిటిషన్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. 'బండి సంజయ్ కుమారుడు కావడంతోనే నిరాధారంగా పోక్సో చట్టాన్ని ప్రయోగించారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తూ పొలిటికల్ ట్రయల్స్ నిర్వహిస్తున్నారు. నిందితుడిని సామాన్యుడిలాగే పరిగణించి న్యాయం చేయాలి' అని ఆయన కోరారు. ఇక, తమ వాదనలు వినిపించడానికి సమయం కావాలని బాధితురాలి తరపు న్యాయవాది కోరడంతో, కోర్టు శుక్రవారం మధ్యంతర బెయిల్‌పై తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించింది. కాగా, ముందస్తు బెయిల్ రావడానికి వారం సమయం పట్టేలా ఉండటంతో, ఆ వారం లోపు అరెస్టు కాకుండా ఉండేందుకు బండి భగీరథ్ న్యాయవాది మధ్యంతర బెయిల్ కోరారు. దీనిపై నేడు కోర్టు ఇచ్చే ఆదేశాలు బండి భగీరథ్‌కు కీలకం కానున్నాయి. బండి సాయి భగీరథ్ ఇంటరిమ్ ప్రొటెక్షన్ (మధ్యంతర రక్షణ)పై విచారణను వాయిదా వేస్తున్నట్టు హైకోర్టు తెలిపింది. బాలికపై లైంగిక దాడి, ఇతర నేరారోపణల నేపథ్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. బండి సాయి భగీరథ్ కోసం గాలింపు చర్యలు మొదలు పెట్టిన పేట్ బషీరాబాద్ పోలీసులు మంగళవారం కరీంనగర్‌కు వెళ్లి, విచారణ నిమిత్తం భగీరథ్‌ను వెంట తీసుకొని బుధవారం మధ్యాహ్నం 2గంటలకు పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో హాజరుకావాలని అతడి మేనమామ వంశీకృష్ణకు నోటీసులు కూడా అందజేశారు. అయితే బుధవారం మధ్యాహ్నం విచారణకు పోలీసులు సిద్ధంగా ఉన్నా నిందితుడు మాత్రం హాజరుకాకుండా డుమ్మాకొట్టాడు. పైగా వ్యక్తిగత కారణాలతో తాను ఈ రోజు విచారణకు హాజరుకాలేక పోతున్నానని, పూర్తి ఆధారాలతో ఈ నెల 15న హాజరై పోలీసులకు సహకరిస్తానని, రెండు రోజుల గడువు ఇవ్వాలంటూ పోలీసులకు పంపిన ఈ–మెయిల్‌లో పేర్కొన్నాడు. ఇప్పుడు హైకోర్టు బెయిల్ పిటిషన్పై విచారణ వాయిదా వేయడంతో 15న విచారణకు హజరవుతాడా లేదా అన్న అనుమానం ఉంది.

# పొదుపు మంత్రంనై కేబినేట్‌లో చర్చ



సరిపోదని అన్నారు. ఇంకా ఇతర పొదుపు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాడే వాహనాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చుకోవాలని మార్గనిర్దేశర చేశారు. మంత్రులు పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు లేదా.. ఈవీ, సైకిల్ వినియోగించాలని నిర్ణయించారు. జిల్లాల పర్యటనల్లోనూ కాస్ట్ కటింగ్ పాటించాలని నిర్ణయం తీసుకున్నారు. అధిక సంఖ్యలో సమావేశాలు వర్చువల్‌గా నిర్వహించాలని తెలిపారు. ప్రెజెన్స్ అవసరం లేని ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలని నిర్ణయించారు. ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో ఖర్చులు తగ్గించాలని నిర్ణయం తీసుకున్నారు. పొదుపు చర్యలని మనం ఒకేసారి ప్రజలకు చెబితే ఇబ్బంది పడతారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. నిదానంగా వెళ్దామని పవన్ కల్యాణ్ సూచించారు. రెండు రోజుల పాటు మనం ప్రజలకు అన్ని పొదుపు చర్యలు వివరిద్దామని సీఎం అన్నారు. అలానే చేద్దామని మిగతా మంత్రులు చెప్పారు. వర్క్ ఫ్రం హోం, కార్ పూలింగ్ పాటించాలని సీఎం సూచించారు. ఆయా శాఖల్లో చేపట్టాల్సిన పొదుపు చర్యలపై కార్యదర్శులు నివేదిక ఇవ్వాలని కోరారు. ఒక కేబినెట్ సబ్‌కమిటీని నియమిస్తే బాగుంటుందని వివరించారు. ముందుగా ప్రజలకు అన్ని విషయాలు విడమర్చి చెబుదామని మంత్రులు ప్రస్తావించారు. ప్రజలకు అవగాహన కలిగించిన తర్వాత మనం ఒక నిర్ణయం తీసుకుందామని డిప్యూటీ సీఎం చెప్పారు. అలాగే చేద్దామని ముఖ్యమంత్రి అన్నారు. కాగా, మంత్రివర్గ సమావేశానికి కార్యదర్శులు సమయానికి రాకపోవడంపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందుగా సమావేశం ఉందని చెప్పిన రాకపోతే ఎలా అని సీరియస్ అయ్యారు. సీరియస్‌నెస్ లేకపోతే ఎలా అని మందలించారు. ఈ భేటీకి సమయానికి రానివాళ్ల పేర్లు రాసుకుని సీరియస్ యాక్షన్ తీసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగాల కల్పనపై కీలక ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కర్నూలు ఎయిర్‌పోర్ట్ పీపీపీ మోడ్‌లో అభివృద్ధిపై చర్చించారు. వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై నిర్ణయం తీసుకున్నారు. ఓఎస్ఎంఇలకు నిధుల సౌలభ్యానికి ప్రత్యేక టీంను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సాగునీటి కాల్వల విస్తరణ, రోడ్లు, పరిశ్రమలకు మౌలిక సదుపాయాలపై మాట్లాడారు. శుద్ధ ఇంధనం, ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, భారీ సోలార్ ప్రాజెక్టులకు అనుమతి ఇచ్చారు. పంప్డ్ స్టోరేజీ, బయో గ్యాస్ యూనిట్లకు అనుమతి ఇచ్చారు. శుద్ధ ఇంధనం రంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలిపేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. విద్యుత్ సంస్థల్లో ఇంజినీరింగ్ పోస్టులు భర్తీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అగ్రిగోల్డ్ కేసులపై ప్రత్యేక బృందాన్ని నియమించాలని మంత్రిమండలి సమావేశంలో నిర్ణయించారు.

# జిన్‌పింగ్‌పై ట్రంప్ ప్రశంసలు




బీఇంగ్:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధినేత జిన్‌పింగ్ మధ్య గురువారం బీజింగ్‌లో ఉన్నత స్థాయి సమావేశం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఇరు దేశాల బృందాలను ఉద్దేశించి మాట్లాడిన అధ్యక్షుడు ట్రంప్ చైనా అధినేతపై ప్రశంసలు కురిపించారు. జిన్‌పింగ్‌ను కలవడం తనకు గౌరవమని, ఆయన తనకు మంచి స్నేహితుడని కొనియాడారు. ఇరు దేశాలకు అద్భుతమైన భవిష్యత్తు ఉందని వ్యాఖ్యానించారు. 'మా మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. పొరపొచ్చాలు వచ్చినప్పుడు కూడా మాట్లాడుకుని త్వరగా పరిష్కరించాము. మీరు ఒక గొప్ప నాయకుడు. ఇలా నేను మిమ్మల్ని ప్రశంసించడం కొందరికి నచ్చకపోవచ్చు. కానీ నేను ఉన్నది ఉన్నట్టు చెబుతున్నాను. చైనా, అమెరికాలు కలిసికట్టుగా అద్భుత భవిష్యత్తువైపు అడుగులు వేస్తున్నాయి ' అని ట్రంప్ అన్నారు. ఈ పర్యటన కోసం తాను అమెరికాకు చెందిన అత్యుత్తమ వ్యాపారవేత్తలను తీసుకొచ్చానని కూడా ట్రంప్ చెప్పారు. వారందరికీ చైనా అధినేత అంటే గౌరవమని చెప్పారు. ఇదే అతిపెద్ద శిఖరాగ్ర సమావేశమని కూడా వ్యాఖ్యానించారు.

ఇక ఈ సమావేశాల ప్రారంభంలో చైనా అధినేత జిన్‌పింగ్ మాట్లాడుతూ ఇరు దేశాల మధ్య సహకారం ఉండాలని అభిలషించారు. చైనా–యూఎస్ బంధం స్థిరంగా ఉండాల్సిన ఆవశ్యకత గురించి కూడా మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచం దృష్టి తమ రెండు దేశాలపైనే ఉందని అన్నారు. గత శతాబ్దంలో చూడని మార్పులు ప్రస్తుతం జరుగుతున్నాయని చెప్పారు. అంతర్జాతీయంగా అల్లకల్లోల పరిస్థితులు ఉన్నాయని, ప్రపంచం నాలుగు రోడ్ల కూడలిలో ఉందని అభిప్రాయపడ్డారు. చైనా, యూఎస్‌లు తమ దౌత్య బంధంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాలని కూడా వ్యాఖ్యానించారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ శిఖరాగ్ర సమావేశంలో ఎన్‌విడియా సంస్థ సీఈఓ జెన్సన్ హువాంగ్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్, యాపిల్ సీఈఓ టిమ్ కుక్ పాల్గొంటున్నారు. ద్వైపాక్షిక వాణిజ్యం,

ఇరాన్ యుద్ధం, టెక్నాలజీతో పాటు తైవాన్ అంశంపై కూడా చర్చించేందుకు ట్రంప్ చైనాలో పర్యటిస్తున్నారు. వ్యవసాయ ఉత్పత్తులు, ప్యాసింజర్ విమానాలను చైనాకు మరింతగా ఎగుమతి చేసేలా ఒప్పందం కుదుర్చుకునేందుకు ట్రంప్ ప్రయత్నిస్తున్నారు.

# ఉమ్మడి పీజీ ప్రవేశపరీక్ష షెడ్యూల్

హైదరాబాద్: ఉమ్మడి పీజీ ప్రవేశపరీక్ష (సీపీగెట్)కు ఈ నెల 15 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుంది. రాష్ట్రంలోని 7 విశ్వవిద్యాలయాలతోపాటు జేఎన్‌టీయూహెచ్, కొత్తగూడెం ఎర్త్‌సైన్సెస్ వర్సిటీల్లో పీజీ సైన్స్ కోర్సుల్లో సీట్ల భర్తీకి నిర్వహించనున్న సీపీగెట్ షెడ్యూల్‌ను రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, వర్సిటీల వైస్ ఛాన్సలర్లు(వీసీలు), కన్వీనర్ తదితరులు విడుదల చేశారు. తొలిసారి సీపీగెట్‌ను తమ వర్సిటీ నిర్వహిస్తోందని కాకతీయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఈసారి ఇంటర్ విద్యార్హతతో ప్రవేశాలు పొందే ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో సీట్ల భర్తీ సీపీగెట్ ద్వారా ఉండదని, వాటిని దోస్త్‌లో చేర్చినట్లు తెలిపారు. కన్వీనర్ ఆచార్య రాజేందర్ మాట్లాడుతూ మొత్తం 45 సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఆలస్య రుసుం లేకుండా జూన్ 10 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రూ.2 వేల ఆలస్య రుసుంతో 18 వరకు అవకాశం ఉంటుంది. జులై తొలివారంలో ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహిస్తారు. ఆగస్టు మొదటివారంలో తరగతుల ప్రారంభం. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ఆచార్యుల పోస్టుల భర్తీకి మార్గదర్శకాలతో 2025 ఏప్రిల్‌లో ప్రభుత్వం జీవో జారీచేసినా.. ఇంకా ఏ వర్సిటీ ఎన్ని ఖాళీలను భర్తీ చేసుకోవాలన్నది స్పష్టత ఇవ్వలేదని ప్రతాప్‌రెడ్డి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తగినంత మంది ఆచార్యులు లేకపోవడం వల్ల పరిశోధన కొంత తగ్గిందన్నారు. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ నియామకాల్లో కొంత ఆలస్యమైన విషయం వాస్తవమేనని, ప్రభుత్వంతో సంప్రదిస్తున్నామని తెలిపారు.

# 40 అంశాలకు కేబినేట్ ఆమోదం

అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 40కి పైగా అజెండా అంశాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.2లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టే 25 ప్రాజెక్టులతో పాటు ఉద్యోగాల కల్పనపై కీలక ప్రాజెక్టుల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. శుద్ధ ఇంధనం, ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, భారీ సోలార్ ప్రాజెక్టులు, పంప్డ స్టోరేజ్, బయోగ్యాస్ యూనిట్ల ఏర్పాటుకు అనుమతి ఇచ్చింది. శుద్ధ ఇంధన రంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలిపేలా క్యాబినెట్ చర్యలు తీసుకుంది. ప్రకాశం, రాయలసీమ జిల్లాల్లో ఇంటిగ్రేటెడ్ హార్టికల్చర్ ప్రణాళిక కు ఆమోదం తెలిపింది. డేటా సెంటర్లు, ఆటోమొబైల్, సిమెంట్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడుల ఆమోదంపై చర్చించింది. కర్నూలు విమానాశ్రయం పీపీపీ మోడల్‌లో అభివృద్ధి ప్రతిపాదన చర్చకు వచ్చింది. వివిధ సంస్థలకు భూముల కేటాయింపులపై క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ఎంఎస్ఎంఈలకు నిధుల సౌలభ్యానికి ప్రత్యేక ఏర్పాటుపై చర్చించింది. సాగునీటి కాల్వల విస్తరణ, రోడ్లు, పరిశ్రమలకు మౌలిక సదుపాయాలపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. ఇకపోతే మంత్రివర్గ సమావేశానికి వివిధ శాఖల కార్యదర్శులు సకాలంలో రాకపోవడంపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంధన పొదుపుపై మొదటి అజెండాగా చర్చిద్దామని మంగళవారమే సీఎం చెప్పారు. సమావేశంలో అధికారులు లేకపోవడంపై సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను చంద్రబాబు ప్రశ్నించారు. సమాచారం సరిగా ఇవ్వలేదా అని సీఎం ప్రశ్నించగా.. ఇచ్చినట్లు విజయానంద్ సమాధానమిచ్చారు. సమయానికి రాని అధికారులపై చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. అజెండా అంశాలు ముగిశాక తాజా పరిణామాలపై మంత్రులతో సీఎం చర్చించారు.

# కాన్వాయ్‌ల కార్లు తగ్గితే పొదుపు కాదు !

అధికార పార్టీ నేతల విన్యాసాలు మొదలయ్యాయి. చమురు సంక్షోభం దృష్ట్యా ఖర్చులు తగ్గించుకోవాలని, వర్క్ ఫ్రమ్ మోమ్ పెరగాలని, బంగారం కొనొద్దని ఇలా..ప్రధాని పలు సూచనలు చేశారు. వాటిని బిజెపి పాలిత రాష్ట్రాల సిఎంలు, ఎన్‌డిఎ పాలిత సిఎంలు స్వాగతించారు. ఇందులో కాన్వాయ్‌లో కార్ల సంఖ్యను మాత్రమే తగ్గించారు. ప్రధాని కూడా కాన్వాయ్ తగ్గించారు. నిజానికి రాజకీయంగా దుబరా ఖార్చుల గురించి ఆలోచించడం లేదు. ఓ వైపు విమాన ఇంధన ధరలు పెంచడంతో విమానాలను రద్దు చేస్తున్నారు. ఇది సామాన్యులపై పెనుభారం మోపుతోంది. విదేశీయానం అంటే ప్రజలు ఎంజాయ్ చేయడానికి వెళ్లడం లేదు. తమ పిల్లల దగ్గరకు వెళ్లాలన్న తల్లిదండ్రులకు వియారన టిక్కెట్ ధరలు తడిసి మోపెడు అవుతున్నాయి. వీటిని ఆదా చేసేందుకు ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. కాన్వాయ్‌ల తగ్గింపుతో ఆర్థిక వ్యవస్థ బలోపేతం కాదు. ఆర్థిక వ్యవస్థకు గుదిబండగా ఉన్న వందలాది పతకాలు, రాజకీయ పార్టీల ఖర్చులు వంటివి తగ్గాలి. శాసనమండళ్లతో పెద్దగా పనిలేదు. జడ్పీటిసి, ఎంపిటిసిలతో పెద్దగా పనిలేదు. వీటిని తగ్గించాలి. ప్రజాప్రతినిధులు రెండేసి పెన్షన్లు తీసుకుంటున్నారు. ఈ పెన్షన్లను పూర్తిగా రద్దు చేయాలి. ఈ ఖర్చు ఎంతో లెక్క కట్టాలి. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రమాద ఘంటికలు మోగిస్తోన్న వేళ ఎక్కడ ఖర్చులు తగ్గించాలో మోడీ చెబితే బాగుంటుంది. ఆచరిస్తే మరీ మంచిది. ప్రజాస్వామ్యం పేరుతో ప్రజాప్రతినిధులు ప్రజల డబ్బుతో విలాసాలు చేస్తున్నారు. దీనిపై ప్రధాని మోడీ దృష్టి సారించాలి. పశ్చిమాసియాలో చోటుచేసుకుంటున్న పరిణామాలు మన దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఆర్థిక సంక్షోభం దిశగా పయనిస్తున్న తీరును చూస్తున్నాం. వరుసగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలడం, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, రూపాయి విలువ పతనం కొనసాగడం, ద్రవ్యోల్బణం అడ్డు అదుపులేకుండా పెరగడం, అంతర్జాతీయంగా ముడి చమురు ధరల పెరుగుదల, ఇవన్నీ కలిపి దేశ ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఈ క్రమంలో దేశ ఆర్థిక వ్యవస్త బలోపేతానికి పొదుపు చర్యలు తీసుకోవాల్సిందే. కఠిన చర్యలకు ఉపక్రమించాలి. కేవలం కాన్వాయ్‌ల కార్లు రద్దుతో చేతులు దులుపుకుంటే సరిపోదు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చేసిన పొదుపు సూచనలు పరిస్థితి తీవ్రతను మరింత స్పష్టం చేశాయి. స్టాక్‌మార్కెట్లు కుప్పకూలి, లక్షల కోట్ల రూపాయల సంపద ఆవిరి కావడం, విదేశీ పెట్టుబడు దారులు పెద్ద ఎత్తున నిధులు వెనక్కి తీసుకోవడం వంటి పరిణామాలన్నీ ఆర్థికసంక్షోభ తీవ్రతకు అద్దం పడుతున్నాయి.అదే సమయంలో ద్రవ్యోల్బణం పెరుగుతున్న తీరు మరింత ఆందోళనకరం. ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 3.48 శాతానికి చేరి 13 నెలల గరిష్ఠాన్ని నమోదు చేసింది. ఆహార ద్రవ్యోల్బణం 4.2 శాతానికి పెరగడం సామాన్య కుటుంబాల పై తీవ్రమైన భారం మోపుతోంది. పప్పుధాన్యాలు, కూరగాయలు, వంటనూనెలు, పాల ఉత్పత్తుల ధరలు వరుసగా పెరుగుతుండగా, ప్రజల ఆదాయం మాత్రం పెరగడం లేదు. దేశ వ్యాప్తంగా నిరుద్యోగం పెరుగు తుండటం, అసంఘటిత రంగంలో ఉపాధి క్షీణించడం, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల నిధులను తెగ్గోయడం వంటి చర్యలు ఇప్పటికే ప్రజల కొనుగోలు శక్తిని దారుణంగా దెబ్బతీశాయి. దీనికితోడు ఇప్పుడు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచక తప్పదని సూచనలు చేస్తున్నారు. ఆర్‌బిఐ గవర్నర్ మల్హోత్రా కూడా ఇదే విషయం చెప్పారు. ధరాఘాతం నుండి ప్రజలకు ఊరటనిచ్చే చర్యలు తీసుకోవడానికి బదులుగా కేంద్ర ప్రభుత్వం మరింతగా భారాలు మోపేందుకు కసరత్తు చేయడం దారుణం! అంతర్జాతీయ ముడి చమురు ధరలు పెరుగుతుండటాన్ని సాకుగా చూపుతూ పెట్రో ఉత్పత్తుల ధరలు పెంచడానికి ఇప్పటికే సిద్ధమైంది. 'పెట్రో ధరలు పెరగవని నేను చెప్పలేను అంటూ సాక్షాత్తు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ ప్రకటించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఇదే మాదిరి కొనసాగితే పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పకపోవచ్చంటూ రిజర్వు బ్యాంకు గవర్నర్ సంజయ్ మల్హోత్రా చేసిన వ్యాఖ్యలతో దేశంలో పెట్రో మోత తప్పదని తేలిపోయింది. అయితే, ఏ స్థాయిలో ధరలు పెరుగుతాయి, ఎప్పటి నుండి పెరుగుతాయి అన్న అంశంపైనే స్పష్టత రావాల్సిఉంది. నాలుగేళ్లుగా పెట్రో ధరలు పెరగలేదంటూ తాజాగా చేయబోయే పెంపునకు సమర్ధనగా కేంద్రం చేస్తున్న వాదనలు ఏ మాత్రం సమర్ధనీయం కాదు. పెట్రో ధరలు పెరగ్గానే అమాంతంగా అన్ని వస్తువుల ధరలు పెరుగుతాయి. నిత్యావసరాలు ఆకాశాన్ని అంటుతాయి. కాబట్టి ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలి. పొదుపు అన్నది ప్రజాప్రతినిదుల దుబారాలను తగ్గించడంతో మొదలు కావాలి. చమురు ధరలు పెరిగితే రవాణా వ్యయం పెరిగి, దాని ప్రభావం అన్ని వస్తువులపై పడటం ఖాయం. బంగారం కోనుగోళ్లను ఏడాదిపాటు నిలిపి వేయాలని ప్రధాని సూచించగా, కేంద్ర ప్రభుత్వం తాజాగా బంగారం, వెండిపై దిగుమతి సుంకాలను 6 నుండి 15 శాతానికి పెంచడం కూడా ప్రజలపై భారాలు మోపడం తప్ప మరోటి కాదు. ప్రజలు త్యాగాలు చేస్తే ప్రజాప్రతినిధులు ఎంజాయ్ చేయడం ఎంతవరకు సమంజసం. లక్షల్లో జీతు, భత్యాలు, ఉచిత బంగళాలు, కరెంట్ ఫ్రీ, ఫోన్లు ఫ్రీ ఎందుకో చెప్పాలి. ఇవన్నీ ప్రజలను ఉద్దరించే చర్యలు ఎంతమాత్రం కావు. దీనికితోడు చిన్న మధ్య తరహా పరిశ్రమలు ఒత్తిడిలో ఉండటం, రైతాంగ ఆదాయం స్థిరంగా లేకపోవడం వంటి అంశాలు దేశ ఆర్థిక వృద్ధిని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ధరల నియంత్రణ చర్యలు, ఉపాధి హామీ, వ్యవసాయ, చిన్న పరిశ్రమల రక్షణపై దృష్టి పెట్టాలి. పొదుపును సీరియస్‌గా తీసుకుని ప్రజాప్రతినిధుల జీతాలు, పెన్షన్లు రద్దు చేయాలి. వారి విదేశీ ప్రయాణాలను, విమానాలను వేసుకుని ఊరేగడాన్ని, హెలకాప్టర్లు వేసుకుని ఊరూరా తిరగడాన్ని అడ్డుకోవాలి. ఇవి మాత్రమే దేశానికి మేలు చేస్తాయి. ఈ దిశగా విప్లవాత్మక చర్యలకు దిగాలి.

# ఆలయ అభివృద్ధికి సహకరిస్తా

**ముున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్య యాదవ్.**



**నారాయణపేట టౌన్, మే 14 మనసాక్షి :-**

నారాయణపేటజిల్లా కేంద్రం గాంధీనగర్ లోని హనుమాన్ మందిరం అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ అన్నారు. గురువారం గాంధీనగర్ హనుమాన్ మందిరంలో కల్యాణ మండపం నిర్మాణానికి ఆమె భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, మాజీ కౌన్సిలర్ జయశ్రీ ,బీజేపీ నాయకులు విజయ్ కుమార్ నవలే,గాంధీనగర్ వాసులు సంగనర్సింలు, సత్యనారాయణ చిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ లో డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు



**శేరిలింగంపల్లి 14 మే మన సాక్షి**

మియాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ కాలనీలో నూతన డ్రైనేజీ లైన్ల నిర్మాణం చేపట్టనున్న ప్రాంతాలను, శ్రీరంగాపురం కాలనీలో తలెత్తిన డ్రైనేజీ సమస్యలను గురువారం జలమండలి డీజీఎం నారాయణ , సిఎంసి ఇంజినీరింగ్ విభాగం అధికారులు, స్థానిక ప్రజలతో కలిసి మియాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు.సందర్భంగా ఉప్పలపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో డ్రైనేజీ, మంచినీటి సమస్యలను విడతల వారీగా త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. మియాపూర్ డివిజన్‌లో ప్రతి కాలనీలో మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఏఈ ప్రశాంత్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు జగదీష్, లింగయ్య, స్థానిక నాయకులు వెంకటేష్ గౌడ్, తిమ్మరాజు, నరేష్, శంకర్ నాయక్, జ్యోతి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**కనగల్ మే 14, మన సాక్షి:**

దేశంలో వరి పండించడంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. గురువారం నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి ఆయన నల్గొండ జిల్లా, కనగల్ మండలం చెట్ల చెన్నారం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న అనంతరం అక్కడే రైతులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గడచిన రెండున్నర సంవత్సరాలలో అత్యధికంగా వరి పండించిన కొనుగోలు చేసిన రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు .ప్రతి రైతుకు మద్దతు ధర వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం 22 వేల కోట్ల రూపాయలను చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ రబీలో 65 లక్షల ఎకరాలలో 140 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండిందని తెలిపారు. అందులో 80 నుండి 90 లక్షలు మెట్రిక్ టన్నులు ప్రభుత్వం కొనుగోలు చేయనుందని, ధాన్యం కొనుగోలుకై 18.67 కోట్ల గన్ని బ్యాగులను పిపిసి సెంటర్లకు పంపించినట్లు మంత్రి వెల్లడించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, ప్రతి సెంటర్తో పాటు, మండల ,నియోజకవర్గ స్థాయిలో అధికారులను నియమించామని ,ధాన్యం కొనుగోలుకు అన్ని రకాల వాహనాలను వినియోగించుకునేలా జిల్లా కలెక్టర్లకు విస్తృత అధికారాలు కల్పించామని ,రాష్ట్రవ్యాప్తంగా రబీ ధాన్యం కొనుగోలుకు 8575 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని ,ఇప్పటివరకు 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నామని,4600 కోట్ల రూపాయలు రైతుల అకౌంట్లలో జమ చేయడం జరిగిందని,
రానున్న రెండు, మూడు రోజుల్లో మరో 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు పంపించడం జరుగుతుందని,అలాగే 3000 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయనున్నామని చెప్పారు. మూడు లక్షల 84,000 మంది రైతుల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసినట్లు మంత్రి వెల్లడించారు.

నల్గొండ జిల్లాకు సంబంధించి ఐదు లక్షల 46000 ఎకరాల్లో 14 లక్షల 65 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం పండిందని,ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నల్గొండ జిల్లాలో 7 లక్షల 24 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, నల్గొండ జిల్లాలోనే 456 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని ,కోటి 22 లక్షల గన్ని బ్యాగులు ఇచ్చామని, 53,611 మంది రైతులకు మద్దతు ధర చెల్లించి 692 కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, రెండు, మూడు రోజుల్లో మరో





400 కోట్లు రైతుల ఖాతాలలో ట్రాన్స్ఫర్ చేయనున్నట్లు వెల్లడించారు. జిల్లాలో 1000 వాహనాలను రబీ ధాన్యంకై ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు పండించిన ధాన్యాన్ని ఎంఎస్పీ చెల్లించి కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని, ధాన్యం సేకరణలో పశ్చిమబెంగాల్ కూలీలను వినియోగిస్తున్నందున అక్కడ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా హమాలీల సమస్య ఉత్పన్నమైందని ,తరుగు,తాలు విషయంలో మిల్లర్లు ,ట్రేడర్లు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 1800 మిల్లులు ఎంఎస్పి ఆపరేషన్ లో పాల్గొంటున్నాయని, 12 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన ఇంటర్మీడియట్ గోదాం సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి వెల్లడించారు.

రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రబీలో రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొంటుందని ,అంతేకాక నిర్దేశించిన సమయంలో రైతుల ఖాతాలలో ధాన్యం డబ్బులు జమ చేయడం జరుగుతుందని, ట్రాన్స్పోర్ట్ ,హమాలి సమస్యలను అధిగమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని, ఈసారి పెద్ద ఎత్తున పంట వచ్చిందని, రైతులకు కష్టం కలగకుండా రైతుల చెంతకే వచ్చి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొంటున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ గతంలో కంటే ఈ రబీలో నల్గొండ జిల్లాలో అత్యధిక ధాన్యం పండిందని ,గతం తో పోలిస్తే 30000 మెట్రిక్ టన్నుల ధాన్యం అధికంగా పండినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలులో ఏర్పడిన హమాలి, ట్రాన్స్పోర్ట్ సమస్యను పరిష్కరించడం జరిగిందని , బుధవారం ఒక్కరోజే నల్గొండ జిల్లాలో 19000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, రానున్న పది రోజుల్లో ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తామని తెలిపారు. ఏ ఎంఆర్పి కాలువల లైనింగ్ కోసం 450 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరుగుతున్నదని, ఎస్ఎల్ బి సి సొరంగం పూర్తయితే జిల్లాలో మరింత దాన్యం దిగుబడులు పెరుగుతాయి అన్నారు .లారీలు అవసరం ఉంటే మరిన్ని వినియోగించాలని, ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ప్రాధాన్యత క్రమంలో లారీలు అవసరం ఉన్న కొనుగోలు కేంద్రాలకు ముందుగా పంపించాలని చెప్పారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు సాఫీగా నిర్వహించాలని మంత్రి ఆదేశించారు.

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్ పి శరత్చంద్ర పవర్ ,రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డి సి ఓ పత్యా నాయక్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రామ్ పతి నాయక్, డిఎస్ఓ వెంకటేశం, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు మంత్రుల వెంట ఉన్నారు.

# జేపీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

**శేరిలింగంపల్లి 14 మే మన సాక్షి**



అత్యంత మహిమాన్వితమైన జేపీ దర్గాను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ గురువారం సందర్శించారు. స్థానిక నాయకులు నాయుయం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పవిత్ర చాదర్‌ను సమర్పించారు. సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. సర్వమత సౌభ్రాతృత్వానికి నిలయమైన ఈ పవిత్ర క్షేత్రాన్ని దర్శించుకోవడం తనకు ఎంతో మానసిక ప్రశాంతతను ఇచ్చిందని,దర్గా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# పర్యావరణ హిత జీవనమే భావితరాలకు భద్రత

**సింగిల్ యూజ్ ఎ÷-లాస్టిక్‌కు పూర్తిగా చెక్ పెట్టాలి**

**స్వచ్ఛతలో విజయవాడను అగ్రస్థానంలో నిలబెట్టాలి**

**ప్రజలకు ఉచితంగా గుడ్డ సంచులు పంపిణీ చేసిన కలెక్టర్**

విజయవాడ,: సింగిల్ యూజ్ ఎ÷-లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణంతో పాటు ప్రజల ఆరోగ్యానికి కూడా తీవ్ర ముప్పు వాటిల్లే అవకాశముందని, ప్రతి ఒక్కరూ ఎ÷-లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా మానేసి పర్యావరణహితమైన గుడ్డ సంచులను ఉపయోగించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ మరియు విజయవాడ నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జి. లక్ష్మీశ పేర్కొన్నారు. గురువారం ఉదయం నిర్వహించిన నగర పర్యటనలో భాగంగా చిట్టినగర్, కొత్తపేట ప్రాంతాలను కలెక్టర్ విస్తృతంగా పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్యం, సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధ అమలుపై ప్రజల్లో అవగాహన కల్పించారు. పర్యటనలో భాగంగా కొండ ప్రాంతంలోని ఒక దుకాణంలో సింగిల్ యూజ్ ఎ÷-లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న విషయాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే వ్యాపారులతో మాట్లాడి ఎ÷-లాస్టిక్ కవర్ల వినియోగం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. దుకాణాలకు వచ్చే వినియోగదారులను గుడ్డ సంచులు తీసుకొచ్చేలా ప్రోత్సహించాలని వ్యాపారులకు సూచించారు. అదేవిధంగా, షాపుకు వచ్చిన ఒక వ్యక్తి చేతిలో ఉన్న ఎ÷-లాస్టిక్ కవరును స్వయంగా తీసుకొని, తన వద్ద ఉన్న గుడ్డ సంచిని అందజేసి ప్రజల్లో అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, గుడ్డ సంచులు వంటి పర్యావరణ హిత మార్గాల ద్వారా ఎ÷-లాస్టిక్ కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ ఓటింగ్ పక్రియలో ప్రతి పౌరుడు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి స్వయంగా క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయించి వారి అభిప్రాయాలను నమోదు చేయించారు. విజయవాడ నగర పరిశుభ్రతపై తమ అభిప్రాయాలను స్వచ్ఛ సర్వేక్షన్ ఫీడ్‌బ్యాక్ ద్వారా తెలియజేయాలని, జాతీయ స్థాయి ర్యాంకుల్లో విజయవాడను ఉత్తమ స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పర్యటనలో చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాన్స్‌జెండర్స్‌కు అండ

**వారు అత్మగౌరవంతో బతికేలా చర్యలు: మంత్రి డోలా**

అమరావతి:ట్రాన్స్‌జెండర్స్ సమాజంలో ఆత్మగౌరవంతో జీవించాలన్నదే కూటమి ప్రభుత్వ ఆశయమని ఆంధ్రప్రదేశ్ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి వ్యాఖ్యానించారు. ట్రాన్స్‌జెండర్స్‌కి అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని పేర్కొన్నారు. గురువారం వెలగపూడి సచివాలయంలో మంత్రి డీబీవీ స్వామి అధ్యక్షతన ట్రాన్స్‌జెండర్ వెల్ఫేర్ బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ట్రాన్స్‌జెండర్స్ సంక్షేమం, నైపుణ్య శిక్షణ, స్వయం ఉపాధి కల్పనపై చర్చించారు. ఈ సందర్భంగా డీబీవీ స్వామి మాట్లాడారు. ట్రాన్స్‌జెండర్స్‌కి ఆస్పత్రుల్లో ప్రత్యేక ఓపీ సదుపాయం కల్పిస్తామని చెప్పుకొచ్చారు. బహిరంగ ప్రదేశాలు, ఆస్పత్రుల్లో ట్రాన్స్‌జెండర్స్‌కి ప్రత్యేక
టాయిలెట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. సెర్ప్, మెప్మా సహకారంతో ట్రాన్స్‌జెండర్స్‌కి స్వయం ఉపాధి కల్పిస్తున్నామని వివరించారు. తిరుపతిలో గరిమా గృహం ఏర్పాటు చేసి నిరాశ్రయులైన వారికి ఆసరా కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. ట్రాన్స్‌జెండర్స్‌లోని 676 మందికి ఇప్పటికే గృహాలు కేటాయించామని తెలిపారు. వారి రక్షణ కోసం సీఐడీ కేంద్ర కార్యాలయంలో స్వాభిమాన్ పేరుతో ప్రత్యేక ప్రొటెక్షన్ సెల్, హెల్ప్‌లైన్ (1091) ఏర్పాటు చేశామని అన్నారు. ట్రాన్స్‌జెండర్స్‌కి గుర్తింపు కార్డులు, సింగిల్ రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని ప్రకటించారు. మనమిత్ర వాట్సాప్ యాప్, స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల ద్వారా వారు ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ట్రాన్స్‌జెండర్స్ సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి డీబీవీ స్వామి పేర్కొన్నారు.

# భూ సమస్యపై న్యాయం చేయాలి

## డీఎస్పీకి సుదర్శన్ రెడ్డి ఫిర్యాదు

**మదనపల్లి, మే 14, మన సాక్షి :**



కోర్టు ద్వారా సంక్రమించిన భూమిలో ఫెన్సింగ్ వేయడానికి ప్రయత్నిస్తుండగా కురబలకోటకు చెందిన వారు తనపై దౌర్జన్యం చేసి నానా దుర్భాషలాడారని బాధితులు జెఎన్ సుదర్శన్ రెడ్డి మదనపల్లి డీఎస్పీ పావనికి గురువారం ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు.. మండలంలోని జంగావారిపల్లికి చెందిన జెఎన్. సుదర్శన్ రెడ్డికి కొత్త బైపాస్ పక్కన 56 సెంట్లు భూమి వారసత్వంగా వచ్చింది. దీనిని కొందరు కబ్జా చేశారు. కోర్టులో కేసు వేయగా సుదర్శన్ రెడ్డికి అనుకూలంగా తీర్పు వచ్చింది. కోర్టు ఆదేశాలు కూడా జారీ అయ్యాయి. దీనిపై ఇంజక్షన్ కూడా వచ్చింది. దీంతో అతను గురువారం భూమిలో ప్రవేశించడానికి పెన్సింగ్ కు ప్రయత్నించారు. ఇది తెలుసుకున్న కురబలకోటకు చెందిన వారు రాతి కూసాలను విరగొట్టారు. తనపై తన కుమార్తె స్వప్నపై కూడా నానా దుర్భాలాడారని దౌర్జన్యానికి పాల్పడటంతో పాటు చంపేస్తామని కూడా తీవ్ర స్థాయిలో బెదిరించారని డీఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదులో సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. వారి నుండి తమకు ప్రాణ హాని ఉందని తగు న్యాయం చేసి ఆదు కోవాలని కోరారు.

# ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలి

## అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం



అమరావతి: 2026-27 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని వివిధ శాఖలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన వివిధ శాఖలపై గురువారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్టేట్ ఓన్ రెవెన్యూస్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.1,04,345 కోట్లుగా ఉంటే... 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ. 1,10,643 కోట్లుగా నమోదైందని వెల్లడించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ నుంచి రూ.33,679 కోట్లు, గనుల శాఖ నుంచి రూ. 10,300 కోట్లు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ నుంచి రూ.11,047 కోట్ల మేర ఆదాయం వచ్చిందని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2025-26 ఆర్థిక సంవత్సరంలో స్టేట్ ఓన్ రెవెన్యూలో 6 శాతం వృద్ధి నమోదైందని సీఎం వివరించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.1,27,506 కోట్ల మేర ఆదాయాన్ని లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుందని వెల్లడించారు. గనులు, ఎక్సైజ్, స్టాంపులు రిజిస్ట్రేషన్, వాణిజ్య పన్నులు, రవాణా తదితర శాఖలు లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదాయంలో ప్రతీ రూపాయీ సద్వినియోగం అయ్యేలా ప్రభుత్వ శాఖలు చూడాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు.ఈ సమీక్షకు సీఎస్ సాయిప్రసాద్, ఆర్థిక, రవాణా, ఎక్సైజ్, గనులు, స్టాంపులు రిజిస్ట్రేషన్, వాణిజ్య పన్నులు, అటవీ, పురపాలక శాఖల అధికారులు హాజరయ్యారు.

## క్షేత్ర సందర్శనకు వెళ్లిన ఆయిల్ పామ్ రైతులు

**సూర్యాపేట మే14 మనసాక్షి**



ఆయిల్ పామ్ తోటల సాగులో మెలుకువలు తెలుసుకొనేందుకు సూర్యాపేట, తుంగతుర్తి డివిజన్ పరిధిలోని మండలాలకు కు చెందిన పలువురు రైతులు గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ని అశ్వారావు పేట కు క్షేత్ర సందర్శనకు వెళ్లారు. ఆయా మండలాల్లో ఆయిల్ పామ్ తోటల సాగు చేయాలనుకునే రైతులు క్షేత్ర సందర్శకు వెళ్లి ఆయిల్ పామ్ సాగుచేస్తున్న రైతులతో ముఖా ముకి చర్చించారు. ఈసందర్భంగా పంట సాగులో ఉండే కష్టా, నష్టాలు, పంట దిగుబడి, పంటను అమ్ముకునే విధానాన్ని నేరుగా అభ్యుదయ రైతులనుండి తెలుసుకున్నారు.ఈ సందర్బంగా అశ్వారావు పేట లో ఉన్న టీ జి ఆయిల్ ఫెడ్ కు చెందిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరిని రైతులు సందర్శించి అక్కడ ఉన్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకొన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆయిల్ పామ్ రైతుల తో నిర్వహించిన ఆత్మీయ సమావేశం లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ఉద్యాన అధికారిని ప్రమిత, టి జి ఆయిల్ ఫెడ్ అధికారి అలీమ్, విస్తరణ అధికారులు యారాల సుధాకర్ రెడ్డి, కట్టంగూరి రాము, అంకటి ప్రభాకర్,, ఫీల్డ్ ఆఫీసర్ బి భవష్య, భద్రాచలం, రైతులు వెలుగు సైదులు. తూము నవీన్ బైరెడ్డి రాంరెడ్డి తో పాటు పలువురు రైతులు ఉన్నారు.

# గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్ళవద్దు.

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.**

**నారాయణపేట టౌన్, మే 14 మనసాక్షి :-**




ప్రజల సొమ్ము దోచుకోనేందుకు సైబర్ నేరగాళ్ళు రోజు,రోజుకి కొత్త కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగా చేసుకోనేందుకు సైబర్ నేరగాళ్ల కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారని మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీముల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు. గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టిలెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయి, మీ క్రింద ఎక్కువ మంది ఎజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దు అని ఎస్పీ అన్నారు. ఇలాంటి మల్టీలెవల్ వ్యాపారం చేస్తూ ప్రజల నుండి డబ్బులు సేకరించి ఆర్థికంగా మోసం చేస్తూ చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు. ఇలాంటి వారి మాయమాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుంది అన్నారు.

సైబర్ మోసగాళ్ళు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారని సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన పెరగడంతో సైబర్ మోసగాళ్లు మల్టీలెవెల్ మార్కెటింగ్ పై దృష్టి సారించి గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్బుక్ లాంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు చేసి అమాయకులను ఆకర్షించి మోసగించి ఆర్థిక నష్టాన్ని కలగజేస్తారన్నారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ ను చాలామంది విదేశాల్లో ఉండి ఒక రాకెట్ లా నడుపుతారు భారీ లాభాలు తోపాటు లగ్జరీ కార్లు, ఫారిన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వలపన్నుతారని ఎలాంటి మాయ మాటలు నమ్మరాదు అని ఎస్పీ తెలిపారు.

అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని ఎవరైనా చెప్తే అది మోసమని గ్రహించాలి, గొలుసుకట్టు మార్కెటింగ్ లో ముందుగా చేరిన వారికి లాభాలు వస్తాయి ఆ తర్వాత చేరిన వారంతా తీవ్రంగా నష్టపోవాల్సిందేనని, సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రకటన పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి, అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు, ఏపీకె ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దన్నారు. మోసపూరిత ప్రకటనలపై, ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయండి అని ఎస్పీ తెలిపారు.

## అనుమానాస్పదంగా రైతు కూలీమృతి

**తుంగతుర్తి మన సాక్షి మే 14.**



తుంగతుర్తి మండల పరిధిలోని సూర్య నాయక్ తండ గ్రామపంచాయతీ పరిధిలో నీగుట్ట కింద తండా గ్రామానికి చెందిన గుగులోత్ .బిక్షం. ఇతని తండ్రి సక్రు. భార్య బంగారి .ఇతనికి 60 సంవత్సరాలు రెండు రోజులుగా కనిపించకపోవడం మూడో రోజు నేటి కాలువలో చనిపోయిన శవంగా మారడంతో గ్రామాల ప్రజలు ఉలిక్కిపడ్డారు గ్రామ ప్రజలు మరణ వార్త విని దుక్క సాగరంలో మునిగారు .తక్షణమే వారి బంధువులు పోలీసులకు తెలియపరచగా హుటా హుటేనా తుంగతుర్తి ఎస్సై క్రాంతి కుమార్ ఏఎస్ఐ వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బందితో ఆ శవం వద్ద ఫోటోలు తీసుకుని వారి బంధువులు మిత్రులు అనుమానాస్పద స్థితిలో చనిపోయాడని చెప్పడంతో అతని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తంతుంగతుర్తి ప్రభుత్వ హాస్పిటల్లో పోస్టుమార్టం నిమిత్తం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు ఇంకా పూర్వ విషయాలు తెలియవలసి ఉన్నాయి గూగుల్ బిక్షం రోజు కూలి పని చేసి వచ్చిన డబ్బుతో కుటుంబాన్ని సాదుకుంటున్నారని గ్రామ ప్రజలు తెలిపారు. ఈరోజు అతడు చనిపోవడంతో అతని కుటుంబ సభ్యులు వీధిన పడ్డారని వారి కుటుంబానికి భార్యకు అతని కొడుకుకు ఇక కానరాకుండా శవంగా తేరడంతో గ్రామ ప్రజలు అతడి బంధువులు దుక్క సాగరంలో మునిగారు.

## రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి



**మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**

**హన్వాడ, మే14, మన సాక్షి:**

రైతులు పండించిన వరి పంటకు గిట్టుబాటు ధర కల్పించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం నాడు హన్వాడ మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. వరి ధాన్యం వద్ద రైతులతో మాట్లాడారు కొనుగోలు కేంద్రం వద్ద రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వేసవి ఎండల వలన వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద నీడ, త్రాగు నీరు సదుపాయాన్ని కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఇంటినికి కృష్ణయ్య గౌడ్, మాజీ ఎంపీపీ బాలరాజ్, కరుణాకర్ గౌడ్, కొండ లక్ష్మయ్య, చెన్నయ్య, హరి చంద్ర నాయక్, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిగా సుధాకర్ రెడ్డి

**హన్వాడ, మే 14, మన సాక్షి :**



హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ పార్టీ కోసం ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంటూ ముందుకు సాగుతున్న డిసిసి ప్రధాన కార్యదర్శి బుద్ధారం సుధాకర్ రెడ్డిని హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిగా నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ హన్వాడ మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ, గ్రామ కమిటీ, బూత్ స్థాయి కమిటీ వేయాలని, పార్టీ కోసం పని చేస్తున్న నాయకులను కార్యకర్తలను గుర్తించి వారిని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. అనంతరం బుద్ధారం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలను అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి డిసిసి అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ కు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యేన్నం శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిగా నియమించడంతో మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు.

## ఆయిల్ పామ్ రైతులు క్షేత్ర సందర్శన



**కోదాడ రూరల్, మే14, మనసాక్షి**

ఆయిల్ పామ్ తోటల సాగులో మెలుకువలు తెలుసుకొనేందుకు కోదాడ, హుజుర్నగర్ డివిజన్ పరిధిలోని మండలాలకు కు చెందిన పలువురు రైతులు గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ని అశ్వారావు పేట కు క్షేత్ర సందర్శనకు వెళ్లారు. ఆయా మండలాల్లో ఆయిల్ పామ్ తోటల సాగు చేయాలనుకునే రైతులు క్షేత్ర సందర్శకు వెళ్లి ఆయిల్ పామ్ సాగుచేస్తున్న రైతులతో ముఖా ముకి చర్చించారు. ఈసందర్బంగా పంట సాగులో ఉండే కష్టా, నష్టాలు, పంట దిగుబడి, పంటను అమ్ముకునే విధానాన్ని నేరుగా అభ్యుదయ రైతులనుండి తెలుసుకున్నారు.ఈ సందర్బంగా అశ్వారావు పేట లో ఉన్న టీ జి ఆయిల్ ఫెడ్ కు చెందిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరిని రైతులు సందర్శించి అక్కడ ఉన్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకొన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆయిల్ పామ్ రైతుల తో నిర్వహించిన ఆత్మీయ సమావేశం లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ఉద్యాన విస్తరణ అధికారులు రంగు ముత్యంరాజు, ఇస్మాయిల్, వంగూరి అనిల్, రైతులు చక్ర రెడ్డి, గాయం నర్సింహా రెడ్డి, రంగారావు, సుబ్బారావు, డి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మి నారాయణ,జుకూరు రామలింగయ్య, కే వెంకటేశ్వర్ రావు, రఫీ, వీరస్వామి, నర్సింహా రావు, తో పలువురు రైతులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**వెల్దండ మే 14 మన సాక్షి:**



ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందిస్తున్నారని రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి, పోతేపల్లి సర్పంచ్ తగుళ్ల కొండల్ యాదవ్ అన్నారు.వెల్దండ మండలం పోతేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాలల ఆధ్వర్యంలో గురువారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్, ప్రధానోపాధ్యాయులు ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..విద్యార్థుల కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్నం భోజనం అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తుల్జా భవాని ఆలయ నిర్మాణానికి గోలి శ్రీనివాస్ రెడ్డి విరాళం



**వెల్దండ మే 14 మన సాక్షి :**

వెల్దండ మండలం ఉబ్బల గట్టు తాండ గ్రామపంచాయతీ జాన్లగట్టు తాండలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ తుల్జా భవానీ ఆలయ నిర్మాణానికి రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గురువారం రూ.25 వేల రూపాయలు, మరియు బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు నాగులు నాయక్ రూ.10 వేల రూపాయలు విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు దాతలను శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పుట్ట రాంరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు కానుగుల జోగయ్య, నాయకులు జ్యోతి నిరంజన్, సర్పంచ్ శ్రీనివాసులు, సర్పంచ్ నిరంజన్,సాజ్యా నాయక్, శ్రీనివాస్ రెడ్డి , అంజి నాయక్, కొమ్ము నాగయ్య, అశోక్,అంజి మాస్టర్, శంకర్, ప్రవీణ్, గోప్య,హనుమతు, రాగ్య,లాలు, తావుర్య,సూర్య,సుమన్, శ్రీను,వార్డు సభ్యులు ఆనంద్,రమేష్, జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టరేట్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్.

**నారాయణపేట టౌన్, మే 14 మనసాక్షి:-**



నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద రూ.55 కోట్ల నిధులతో కొనసాగుతున్న నూతన కలెక్టరేట్ భవన సముదాయ నిర్మాణ పనులను గురువారం జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక పరిశీలించారు. ఇప్పటి దాకా జరిగిన నిర్మాణ పనుల గురించి ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీలింగ్, ఎలక్ట్రికల్ పనులను పరిశీలించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఆమె సూచించారు. భవన సముదాయ నిర్మాణ పనులతో పాటు బయట రోడ్లు, ఇతర పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. జూన్ వరకు పనులు పూర్తయ్యేలా చూడాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ.ఈ. వెంకటరమణ, డీ.ఈ. రాములు, ఏ ఈ లు పాల్గొన్నారు.

## బడిబాట ర్యాలీ

**గోదావరిఖని మే 14 మన సాక్షి**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా శాఖ నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు బడిబాట ర్యాలీ నిర్వహించారు. రామగుండం ఎంఈఓ జింక మల్లేష్ ఆధ్వర్యంలో మండలంలోని నాలుగు స్కూలు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నుండి ప్రారంభమైన ర్యాలీ స్థానిక ప్రధాన చౌరస్తా వరకు చేరుకుంది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న నాణ్యమైన విద్య, అసౌకర్యాలను వివరించారు. అలాగే పేరెంట్స్ టీచర్స్ సమావేశం ఏర్పాటు చేసి ఫేస్ రికగ్నిషన్ సిస్టం ((ఎఫ్ ఆర్ ఎస్ ) లో హాజరు శాతం ఎక్కువగా ఉన్న విద్యార్థులు, ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం పదవ తరగతిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, భవాని, జయరాజు, శారద తో పాటు మండల పరిధిలోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అనారోగ్యానికి గురైన మహిళకు ఆర్థిక సాయం

**వెల్దండ మే 14 మన సాక్షి:**



వెల్దండ మండల పరిధిలోని చెదురుపల్లి గ్రామానికి చెందిన పోలే లింగమ్మ అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని గ్రామ బీఆర్ఎస్ నాయకుడు పోలే అశోక్ ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గురువారం లింగమ్మను పరామర్శించి, వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5000/- రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వెల్దండ మండల అధ్యక్షులు పుట్ట రాంరెడ్డి, సర్పంచ్ దన్ సింగ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, జిల్లా నాయకులు నాగులు నాయక్, జోగయ్య, మాజీ ఎంపిటిసి జ్యోతి నిరంజన్, చెరుకూరు సర్పంచ్ శ్రీనివాసులు, నాయకులు నిరంజన్, శ్రీనివాస్ రెడ్డి , అంజి నాయక్, కొమ్ము నాగయ్య,అంజి మాస్టర్, శంకర్, ప్రవీణ్, సుమన్, శ్రీను,వార్డు సభ్యులు ఆనంద్,రమేష్, జంగయ్య, భీమయ్య గౌడ్, నరసింహ, ఉప సర్పంచ్ సహదేవ్, శివ, రాజు జానీ, మహేష్,డీలర్ వెంకటయ్య పాల్గొన్నారు.

## నామాజీ వారి పెళ్లిలో డి కే అరుణ సందడి.

**నారాయణపేట టౌన్, మే 14 మన సాక్షి :-**



నారాయణపేట ఎస్ ఆర్ గార్డెన్ లో గురువారం జరి గిన బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ సోదరుని మనవడు హరీష్ నామాజీ వివాహ వేడుకల్లో పాలమూరు ఎంపీ డి కే అరుణ సందడి చేశారు. నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో బిజె పి రాష్ట్ర నాయకులు కే.రతంగ్ పాండురెడ్డి,మాజీ జిల్లా అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ శ్వేత సత్యా యాదవ్, వైస్ చైర్ పర్సన్ మంజుల జి ఆర్ రెడ్డి, కౌన్సిలర్ కే.ప్రభాకర్, లక్ష్మయ్య తదిత రులు పాల్గొనీ ఆశీర్వదించారు.

## హార్సిలీహిల్స్ లో అభివృద్ధికి చేయూతనివ్వండి

**రామసముద్రం మే 14 మనసాక్షి**



అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గంలోని ప్రముఖ పర్యటక కేంద్రం అయిన హార్సిలీహిల్స్ లోని భారత స్కౌట్స్ మరియు గైడ్స్ సేవలు పర్యాటకులకు దగ్గరయ్యే విదంగా, నూతన భవన నిర్మాణం మరియు అభివృద్ధికి సహాయం చేయాలని రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబుని గురువారం తన నివాసంలో భారత స్కౌట్స్ మరియు గైడ్స్ ప్రతినిధులు మరియు సిబ్బంది కోరారు. యువత కోసం, వారి ఆత్మ విశ్వాసం కోసం పనిచేస్తున్న సంస్థ కోసం హార్సిలీహిల్స్ లో తనవంతు సహాయ సహకారాలు మరియు ప్రభుత్వ అండ ఉంటుందని శ్రీరామ్ హామీ ఇచ్చారు.

# ఎట్టకేలకు పీఎంజే చోరీ కేసును చేదించిన పోలీసులు

## ముగ్గురు నిందితులు అరెస్ట్

**కరీంనగర్ మే 14,మనసాక్షి :**




కరీంనగర్ జిల్లా కేంద్రంలోని జ్యోతి నగర్ పీఎంజే జ్యువెలరీ షోరూంలో దోపిడీకి పాల్పడిన దొంగలను పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేశారు. గురువారం కరీంనగర్ పోలీస్ కమిషనరెట్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ కేసుకు సంబంధించి అంతర్రాష్ట్ర దోపిడీ ముఠాకు చెందిన ముగ్గురు సభ్యులను అరెస్ట్ చేసినట్లు పోలీస్ కమిషనర్ వెల్లడించారు. నిందితులను 12 రోజుల పాటు దోపిడీ దొంగల కేసులో పోలీసులు ఆపరేషన్ నిర్వహించారు. అరెస్ట్ అయిన దొంగలను రఘునాథ్ కర్మాకర్, రావిష్ కుమార్, మెహతాబ్ ఖాన్లా పోలీసులు తెలిపారు. కరీంనగర్ సిటీలోని పీఎంజే జ్యువెలరీ షోరూంలో మే 3న పట్టపగలే పిస్టల్స్ తో వచ్చిన ఐదుగురు దొంగలు సిబ్బందిపై కాల్పులు జరిపి భారీ దోపిడీకి పాల్పడి సుమారు రూ. 82.02 లక్షల విలువైన 161.4 తులాల బంగారం, 112 క్యారెట్ల వజ్రాలను దోచుకెళ్లారని సీపీ వివరించారు. ఈ భారీ దోపిడీ వెనుక బీహార్ జైలులో ఉన్న కుప్రసిద్ధ గ్యాంగ్ స్టార్ 'ది గోల్డెన్ థీఫ్' గా పేరుగాంచిన సుబోధ్ సింగ్ హస్తం ఉందని దర్యాప్తులో తేలిందని సీపీ తెలిపారు. జైలు నుంచే అతను ఈ పథకాన్ని రూపొందించాడని వివరించారు.ఈ దోపిడీ కేసును తమ సిబ్బంది ఒక సవాల్ గా తీసుకుని, అత్యంత చాకచక్యంగా ఛేదించారని ఆయన కొనియాడారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రఘునాథ్ కర్మాకర్ అలియాస్ జాగీర్ సింగ్ తో పాటు రవీష్ కుమార్, మెహతాబ్ ఖాన్లను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ. 51 వేల నగదు, 2 మొబైల్ ఫోన్లు, రెండు సిమ్ కార్డులు,

మరియు నిందితులు వాడిన నకిలీ ఆధార్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠా సభ్యులు అత్యంత ప్రమాదకరమైన వారని, దోపిడీకి రెండు నెలల ముందే వీరు తెలంగాణకు చేరుకున్నారని సీపీ తెలిపారు. ఖమ్మం, సిద్ధిపేట, పెద్దపల్లి, కరీంనగర్ వంటి పట్టణాల్లో క్షుణ్ణంగా రెక్కీ నిర్వహించారని, పోలీసులకు చిక్కకుండా నకిలీ బైక్ నంబర్ ప్లేట్లు, నకిలీ గుర్తింపు కార్డులను వాడారని పేర్కొన్నారు. పరారీలో ఉన్న మిగిలిన నిందితులను పట్టుకోవడానికి, చోరీకి గురైన ఆభరణాలను రికవరీ చేయడానికి 5 ప్రత్యేక బృందాలను రంగంలోకి దించినట్లు సీపీ తెలిపారు. త్వరలోనే అందరినీ పట్టుకుని ఆభరణాలను స్వాధీనం చేసుకుంటామని పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

**అర్వపల్లి మే14 మన సాక్షి**



ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, విశాలమైన తరగతి గదులు, క్రీడా మైదానం, కంప్యూటర్ శిక్షణ ఉంటుందని నాణ్యమైన విద్యతోపాటు ఆటపాటలతో క్రమశిక్షణమైన పద్ధతి ఉంటుందని అర్వపల్లి జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయ బృందం తెలిపింది.

గురువారం బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని అర్వపల్లిలో ఉపాధి హామీ కూలీలతో కలిసి ప్రభుత్వ పాఠశాల విద్యపై అవగాహన కల్పించారు.

విద్యతోపాటు మధ్యాహ్న భోజనం, స్కూల్ డ్రెస్, స్కూల్ బ్యాగులు, షూస్, టై, బ్రాడ్జి, ఉచితంగా పంపిణీ చేస్తామని అన్నారు. ఈ విద్యా సంవత్సరం 100% 10వ తరగతి ఫలితాలు సాధించే జిల్లాలోని ఉత్తమ పాఠశాల గా పేరు పొందినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పి మల్లేష్, కోట మూర్తి ,వీరయ్య, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మేకల సునీత రాంబాబు ముదిరాజ్, ఉపాధి హామీ సిబ్బంది, దీపిక, మల్లయ్య, ఉపాధి హామీ మెట్లు, కట్టెల జ్యోతి, నవనీత, ఉమా, నాగమణి, బింగి శ్రీకాంత్, మంజుల, అంకిరెడ్డి భవాని, భైరబోయిన శోభ, కవిత, పాల్గొన్నారు

# సమాజ హితులు ఆర్యవైశ్యులు

## మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది

**సూర్యాపేట మే 14 మనసాక్షి**

సమాజం మేలు కోరుకునే హితులు ఆర్యవైశ్యులని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, సుప్రీంకోర్టు అడ్వకేట్, రిటైర్డ్ జడ్జి, శ్రీ వాసవి సేవా సమితి జాతీయ లీగల్ అడ్వైజర్ నేరెళ్ల మాలి యాద్రి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని 36 వ వార్డులో శ్రీ వాసవి సేవా సమితి నూతన జిల్లా కార్యాలయాన్ని శ్రీ వాసవి సేవా సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పూరి సురేష్ శెట్టితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. మానవసేవే మాధవసేవ అనే సిద్ధాంతాన్ని నమ్మి ఆచరణలో చూపిస్తున్న కులస్తులు ఆర్యవైశ్యులని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సూర్యాపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా ఆర్యవైశ్యుల దక్కడం ఆనందంగా ఉందన్నారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడంలో ఆర్యవైశ్యుల పాత్ర వెలకట్టలేనిది అన్నారు . నిరుపేదల కష్టాలు బాధలు చూసి చదివించే మనసు ఉన్న ఆర్యవైశ్యులు సమాజ సేవలో ముందు వరుసలో ఉన్నారన్నారు. శత్రువులంటూ లేకుండా జీవనం సాగించే ఆర్యవైశ్యులు ఎందరికో ఆదర్శం అన్నారు. అన్ని మతాలను గౌరవిస్తూ తమ మతం కోసం ప్రాణాలు సైతం ఇవ్వడానికి వెనకాడ బోరని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజు దేవాలయాలకు తీసుకువెళ్లాలని దీని ద్వారా భారతీయ సంస్కృతి సంప్రదాయం భవిష్యత్ తరాలకు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు చెట్లను నాటుతూ వాటిని సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. కరోనా సమయంలో శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో కృష్ణపట్నం సంబంధించిన మందును 30 వేల కు పైగా కుటుంబాలకు అందించామని సందర్భంగా గుర్తు చేశారు. ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉంటూ ఏ చిన్న సమస్య ఉన్న పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్, కే శ్రీనివాసరావు,కాంగ్రెస్ నాయకులు ఫరూక్, గౌరవ చైర్మన్ ఈగ దయాకర్ గుప్తా, జిల్లా అధ్యక్షుడు బచ్చు పురుషోత్తం, గౌరవ సలహాదారులు గోపారపు రాజు, ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు, కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు మిరియాల సుధాకర్,

రాచకొండ శ్రీనివాస్ సహాయ కార్యదర్శులు బచ్చు శ్రీనివాస్ ,సోమ సుమన్, తప్పి అనిల్ కుమార్, కోటా శివ, కర్నాటి కృష్ణ , బొల్లం సురేష్ ,సభ్యులు కొండ అనిల్ కుమార్, శ్రీరంగం రాము, సోమ ధనుంజయ్, మనసాని నాగేశ్వరరావు,మిట్టపల్లి రమేష్, బెలిదే శ్రీనివాస్, మంచాల శ్రీనివాస్, చందా రాజశేఖర్ , గుడిపాటి రమేష్ వెంపటి శబరినాథ్, తల్లాడ రాము,బుక్క రమేష్,

బచ్చు నీరజ, తెడ్ల పల్లవి,ఉప్పల0చు కృష్ణ,మహంకాళి సోమయ్య పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే బీసీల అభివృద్ధి

**అర్వపల్లి మే 14 మన సాక్షి**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు సముచితమైన స్థానం కలుగుతుందని తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డాక్టర్ రేఖ బోయినపల్లి అన్నారు. గురువారం బీసీ సంక్షేమ సలహాదారులుగా బాధ్యతలు స్వీకరించిన వి హనుమంతరావు ను కలిసి మాట్లాడారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ల సారధ్యంలో బీసీలకు అనేకమైన రాజకీయ పదవులు వచ్చినట్లు తెలిపారు. గ్రామీణ స్థాయిలో బీసీలను ఆర్థికంగా బలపరచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని హనుమంతరావును కోరినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు తగిన రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని తెలిపారు.

# ఎలాంటి ఆంక్షలు లేకుండాధాన్యం కొనుగోలు చేయాలి

## దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**చింతపల్లి. మే 14 మన సాక్షి.**



ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనే దిక్కులేక రైతులు అవేదన చెందుతున్నారు అని దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం డిండి మండలం తవక్లపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....అప్పులు తెచ్చి పంట పండిస్తే కొనే దిక్కులేక రైతులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తపరిచారు. రైతులకు సకాలంలో గన్ని బ్యాగులు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదు అని అన్నారు.కేసీఆర్ ఉన్నపుడు ఎప్పుడూ వడ్ల కొనుగోలులో ఇంత ఆలస్యం కాలేదు అని ఆయన గుర్తు చేశారు.ప్రభుత్వం రైతుల నుండి తరుగు పేరిట 2 కేజిల వడ్లు కట్ చేస్తున్నారు అని వెంటనే ఆపాలని కోరారు.మిల్లర్లు 3కేజీలు కట్ చేస్తున్నారు అని ఆయన తెలిపారు.అధికారులు ఏం చేస్తున్నారు కొనుగోలు కేంద్రాల్లో తిరగాలి అని సూచించారు ఈ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటుందన్నారు.రైతన్నను ఆదుకోలేని ప్రభుత్వం చేతకాకపోతే గద్ద దిగాలన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన 6గ్యారంటీలు,420హామీలు అమలు చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు.అధికారులతో ఫోన్లో మాట్లాడి తక్షణమే ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని అధికారులనుకోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు రాజీనేని వెంకటేశ్వర్ రావు, పిఎసిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాస్ రావు, సర్పంచ్ మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, రవీందర్ రావు, గొడుగు వెంకటయ్య, గిరమోని శ్రీను,రమావత తులిసీరామ్, జంగయ్య,నాయకులు తదితరులు ఉన్నారు.

# సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

**గరిడేపల్లి మే 15 మన సాక్షి**




రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా తమ పార్టీ కార్యకర్తలను పాలకవర్గ సభ్యులుగా నామినేటెడ్ చేయటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు నామినేటెడ్ పాలకవర్గాలను ప్రభుత్వం నియమించడానికి వ్యతిరేకంగా రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గరిడేపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం తాసిల్దార్ స్రవంతి కి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఏర్పడిన నాటి నుండి కూడా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలను నిర్వహించి, ఎన్నికైన పాలక మండలి సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని,దానికి విరుద్ధంగా ప్రస్తుత ప్రభుత్వం తమ పార్టీ కార్యకర్తలను పాలకవర్గ సభ్యులుగా నామినేట్ చేయడం ఏమాత్రం భావ్యం కాదని,ఇది రాజ్యాంగ విరుద్ధమని,కోర్టులలో కూడా చెల్లదని,

కావున రాష్ట్రంలో అధికారం లో వున్న ప్రభుత్వం వెంటనే నామినేటెడ్ చేసిన పాలక మండళ్లను వెంటనే రద్దు చేసి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలను నిర్వహించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజన్ రెడ్డి, మండల రైతు సంఘం నాయకులు పోకల ఆంజనేయులు, అంబటి వెంకటరెడ్డి , షేక్ నబి సాబ్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఎడవల్లి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తాళ్ల తిరుపయ్య,ఏఐవైఎఫ్ నాయకులు పంగ సైదులు, షేక్ సైదా, కీసర కోటమ్మ, కీసర నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# గరిడేపల్లి నూతన ఎస్ఐ శకి ఘన సన్మానం

**, గరిడేపల్లి మే 15 మన సాక్షి**



గరిడేపల్లి పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) గా బాధ్యతలు చేపట్టిన శ్రీకాంత్ గౌడ్ ని గురువారం గరిడేపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో ఆయనకు పూలమాల వేసి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల సమస్యల పరిష్కారానికి నూతన ఎస్ఐ పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టులు ఎల్లప్పుడూ ముందుంటారని, పోలీసు యంత్రాంగానికి, ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తామని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడుగుంట్ల బిక్షం, ప్రధాన కార్యదర్శి పెండెం సుందరయ్యతో పాటు ప్రెస్ క్లబ్ సభ్యులు సైదిరెడ్డి, గుంటూరు రాము, కొంపల్లి కృష్ణ శాస్త్రి, శ్రీనివాస్, ఉపేందర్, లక్ష్మారెడ్డి, అబ్దుల్ రెహమాన్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గుత్ప అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**ఆర్మూర్,మే,14,మన సాక్షి**



ఆలూర్ మండల పరిధిలోని గుత్ప గ్రామ అభివృద్ధి పనులపై ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డికి గ్రామ ప్రతినిధులు విన్నవించారు.గుత్ప గ్రామ సర్పంచ్ కమల దశరథ్ మరియు కాంగ్రెస్ నాయకులు జితేందర్ మర్యాదపూర్వకలగా వినయ్ రెడ్డిని కలిసి గ్రామంలో పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గతంలోనే సాంక్షన్ అయిన ఆలూరు నుండి గుత్ప గ్రామం వరకు డబుల్ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని, రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచాలని వారు కోరారు. అదేవిధంగా గుత్ప నుండి కల్లెడి రోడ్డు మార్గమధ్యలో ఉన్న వంతెన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని, గుత్ప నుండి మాలపల్లి వరకు నూతనంగా బిటి రోడ్డు వేయించి గ్రామస్తుల ఇబ్బందులను తొలగించాలని ఈ సందర్భంగా విన్నవించారు. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన పొద్దుటూరి వినయ్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, పెండింగ్‌లో ఉన్న డబుల్ రోడ్డు, వంతెన మరియు బిటి రోడ్డు పనులను త్వరితగతిన ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి సానుకూల భరోసా ఇచ్చిన వినయ్ రెడ్డికి గ్రామ సర్పంచ్ మరియు కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అవయవ దానం సమాజానికి మార్గదర్శకం

**సూర్యాపేట మే 14 మనసాక్షి**




సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్లో నివాసం ఉంటున్న వలవోజు రమేష్ తన మరణానంతరం విద్యార్థుల వైద్య పరిశోధన నిమిత్తం అవయవ దానానికి తన అంగీకారాన్ని తెలియజేస్తూ గురువారం స్పందన శరీర, అవయవ దాన సంస్థ సభ్యులకు అంగీకార పత్రాన్ని అందజేశారు. తన అనారోగ్యం దృష్ట్యా దివంగతులైన పిదప సమాజానికి మార్గదర్శకంగా ఉండాలని సత్సంకల్పంతో అవయవదానానికి అంగీకరించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్పందన అవయవదాన సంస్థ అధ్యక్ష కార్యదర్శులు, గుండా రమేష్, మిట్ట కోల కోటయ్య, కోశాధికారి హెచ్. పిచ్చి రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆదర్శ సామాజిక సేవ అవయవదానం పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా అవయవదాన పత్రాన్ని వలవోజు రమేష్ సోదరుడు వలవోజు వెంకన్న అందజేశారు.

# శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ట మహోత్సవం

**పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్**

**చింతపల్లి. మే 14 మనసాక్షి..**



దైవచింతన తో మానసిక ప్రశాంతత నెలకొంటుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం దేవరకొండమండలంలోని గన్యానాయక్ తండాలో నూతనంగా శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామివారి విగ్రహా ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడు దేవరకొండ నియోజకవర్గ ప్రాంత ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామ నాయకులు మరియు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బాలు నాయకును ఘనంగా శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జామున మాధవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని శ్రీధర్ రెడ్డి, బాధ్య నాయక్,మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,స్థానిక సర్పంచ్ గోపాల్ నాయక్, జిల్లా నాయకులు మల్లా రెడ్డి,సర్పంచులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐదు రూపాయలకే మంచి నీరు

**తుంగతుర్తి మన సాక్షి మే 14.**



తుంగతుర్తి మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో త్రాగునీటి సమస్య కోసం గ్రామ పెద్దల సహకారంతో వాటర్ ప్లాంట్ ను నిర్మాణం చేసి మా గ్రామంలోని పెద్దల సహకారంతో కొన్ని నిధులను సమకూర్చి వారి ఆర్థిక సాయంతో మా గ్రామంలోని ప్రజలకు త్రాగునీటి శుద్ధి జలాశయాన్ని నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ఈ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి డాక్టర్ వందనపు అచ్యుతం దాతగా నిలిచారు కేతిరెడ్డి గోపాల్ రెడ్డి తండ్రి కేతిరెడ్డి సుధాకర్ రెడ్డి స్మారకార్థంగా షెడ్డు నిర్మాణం చేపట్టారు ప్లాంట్ నిర్మాణం పనులను దారం రామ నర్సయ్య కుమారులు పూర్తి చేశారు మాజీ ఎంపీపీ కేతిరెడ్డి గోపాల్ రెడ్డి ప్లాంటును ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ చింతకుంట్ల మనోజు ఉపసర్పంచ్ అజిత ప్రసాద్ మాజీ సర్పంచ్ రచ్చ బాలాజీ దారం సోమయ్య టీచర్లు జోగునూరి సుందర్రావు జోగునూరి రాజు గ్రామంలోని వార్డు సభ్యులు గ్రామ ప్రజలు ఉప సర్పంచ్ స్వామి పలువురు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వరి కొయ్యలను కాల్చి భూమి సారవంతాన్ని కోల్పోవద్దు

**మండల శాఖ అధికారిని శ్రావణ కుమారి**

**చింతపల్లి. మే 14 మన సాక్షి.**



రైతులు తమ వరి పంట కోత అనంతరం మిగిలే వరి అవశేషాలు కొయ్యలను (స్టబుల్) వ్యవసాయ వ్యర్థాలను కాల్చడం ద్వారా భూ సారవంతాన్ని కోల్పోవడం జరుగుతుందని మండల వ్యవసాయశాఖ అధికారి ణి బి.శ్రావణ కుమారి పేర్కొన్నారు. గురువారం చింతపల్లి మండల కేంద్రంలో రైతు కేంద్రంలో రైతులతో ఆమె మాట్లాడుతూ వరి పంట అవశేషాలను కాల్చడం వల్ల గాలి కాలుష్యం పెరగడం, భూమి సారవంతత తగ్గిపోవడం, పర్యావరణానికి మరియు ప్రజల ఆరోగ్యానికి తీవ్ర హాని కలుగుతుంది. భూమి వేడికి రైతులకు మేలు చేసే వానపాములు, సూక్ష్మజీవులు చనిపోతాయనినీ వెలువడే పొగ వల్ల శ్వాస సమస్యలు దగ్గు, కంటి మంటలు ఊపిరితిత్తుల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందనని పేర్కొన్నారు. అంతేకాకుండా పొలంలో గాలి ప్రసరణ నీటి చొరబాటు తగ్గి తదుపరి పంట దిగుబడి తగ్గి పోతుంది భూమి గట్టిపడి నీరు నిల్వ సామర్థ్యం తగ్గి భూ సారవంతం చౌడుగా మారుతుందన్నా రు.

తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన నిబంధనల ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను కాల్చినట్లయితే జరిమానాలు విధించబడతాయన్నారు.

సాధారణంగా వ్యవసాయ వ్యర్థాలు లేదా స్టబుల్ కాల్చినట్లయితే రూ. 5,000/- వరకు జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు.

భారీ స్థాయిలో వ్యర్థాలను కాల్చినట్లయితే రూ. 25,000/- వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. వ్యవసాయ శాఖ, గ్రామపంచాయతీ మరియు సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించనున్నారు. స్టబుల్ బర్నింగ్‌కు పాల్పడే రైతులపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు.

కావున రైతులు పంట అవశేషాలను కాల్చకుండా క్రింది ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించగలరని రైతులకు అవగాహన కల్పించారు.

పంట అవశేషాలను భూమిలో కలిపి సేంద్రియ ఎరువుగా వినియోగించడం

పశువుల మేతగా ఉపయోగించడం

కంపోస్ట్ తయారీకి, వినియోగించడం,

మల్చింగ్ పద్ధతిలో నేల సంరక్షణకు ఉపయోగించడంపర్యావరణ పరిరక్షణ మరియు భూమి ఆరోగ్యం కోసం స్టబుల్ బర్నింగ్‌ను పూర్తిగా నివారించాలని చింతపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారిని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గిరిజన ఆడబిడ్డ పెండ్లికి చీరే, సారే

**బిఆర్ఎస్ నాయకులు పిల్లుట్ల రఘు**

**గరిడేపల్లి మే 15 మనసాక్షి**



గరిడేపల్లి మండల పరిధిలో ఉన్నలుంబ తండ గ్రామానికి చెందినగుగులోతు రవీందర్ నాయక్ కుమార్తె గుగులోత్ సౌజన్య సేవా నాయక్ వివాహవేడుకలో సొంత మేనమామల ముఖ్యఅతిథిగా హుజూర్నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు పిల్లుట్ల రఘు మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుగులో తు కృష్ణ నాయక్ తో కలిసిపాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి పిల్లుట్ల రఘు పెళ్లి కానుకగా వధూవరులను పట్టు వస్త్రాలు మరియు మెట్టెలు మరియు పెళ్లి సామాగ్రి అందజేసి వారిని ఆశీర్వదించారు, పిల్లుట్ల రఘు ఒక రాజకీయ నాయకుడే కాకుండా ఒక సామాజిక సేవాకర్తగా అన్ని కార్యక్రమాలు చేస్తానని పేద ప్రజలు ఎక్కడున్నా నేనున్నానని ధైర్యం ఇస్తూ ప్రతి సమస్యను నా ఇంటి సమస్యగా పరిష్కరిస్తారని వారు కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్,శీతల తండా గ్రామ శాఖ అధ్యక్షులు రాంబాబు నాయక్ , బిఆర్ఎస్ నాయకులు బాలు, నాయక్,ఫుల్ సింగ్ నాగరాజు నాయక్ శ్రీను నాయక్ బాలాజీ నాయక్,సతీష్ నాయక్ కుమార్ అఖిల్ నరసింహ,నాయక్ చరణ్, గణేష్,వెంకట్రాశీతదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం.

**తుంగతుర్తి మన సాక్షి మే 14.**



తుంగతుర్తి మండల పరిధిలోని పలు గ్రామాలలో ఐకెపి కేంద్రాలలో రైతు సేవ సహకార సంఘాలలో ధాన్యంకల్లా ల్లో ధాన్యం పోసి నెల రోజులుదాటినా ఇప్పటివరకు పావు వంతు ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించలేదని పూర్తిగా విఫలం చెందిందని అన్నారు.. లారీలు సక్రమంగా కేంద్రాలకు రాకపోవడం. లోడింగ్ చేసి పంపిన లారీ మిల్లుల వద్ద సకాలంలో దిగుమతులు కాపోవడం మూలాన రైతులకు ఎదురుచూపులు తప్పక ధాన్యం కల్లా ల వద్ద పడిగాపులు కాసే పరిస్థితి ఏర్పడింది. ఇది ఇలా ఉంటే ములి గే నక్క పై తాటిపండు పడ్డ చందంగా మిల్లు యజమానులు తరుగు పేరుతో తాలు పేరుతో కిలోల కొద్ది కోతలు పెడుతుండడం తో రైతు పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం లో అగమ్య గోచరంగా మారింది అని అన్నారు. గత పదేళ్లు పాలనలో ఎలాంటి ఇబ్బంది పడకుండా రైతు కళ్ళల్లో ఆనందంగా జీవించా మని. కాంగ్రెస్ ను నమ్మి ఓట్లేస్తే నట్టేట ముంచిందని రైతులు నెత్తి నోరు బాదుకుంటున్నారని అన్నారు. ఓ కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలార మీరు అధికారానికి వచ్చిన రెండున్నర ఏండ్లు గా రైతుకు సంబంధించిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా అమలు చేయకపోతిరని అన్నారు. రైతు భరోసా సక్రమంగా ఇవ్వక పోతిరి. రైతు బీమా రద్దు చేస్తిరి. రుణ మాఫీ నీటి మూటలాయే. కనీసం పంట వేసుకుంటే యూరియా సరిగా ఇవ్వక ఇబ్బందుల పాల్జేస్తిరి . పండిన పంటను సరిగా కొనుగోలు చేయక పోవడం లాంటి మీఅస్తవ్యస్త మైన దివాళా కోరు విధానాలతోవ్యవసాయ. రంగం పూర్తిగా ఊబి లో కూరుకుపోయిందని అన్నారు. రైతాంగం తో పాటు సమాజం లోని అన్ని వర్గాలప్రజలను దివాళా తీయించి హాయిగా అధికారంలో కులుకుతున్నారని రైతులు ఇంత గగ్గోలు పెడుతున్న మీ ఎమ్మెల్యే లు కానీ ఎంపీలు కానీ ఏ ఒక్కా కేంద్రాన్నైన సందర్శించి రైతుకు భరోసా కల్పించారా అని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థులకు సంబంధించిన నీట్ పరీక్ష పేపర్ లీక్ అవ్వడం వలన 22లక్షల మంది విద్యార్థులు ఈరోజు భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. 12 ఏండ్ల కేంద్ర బీజేపీ పాలనలో ఇప్పటికీ నాలుగు సార్లు పేపర్ లీకేజీ వల్ల విద్యార్థులు నష్ట పోతున్న బీజేపీ ప్రభుత్వం నేరస్థుల పై ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించలేదని అన్నారు. ఇందుకు నైతిక బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని. లీకేజీ లో బాధ్యులైన అందరి మీద కఠిన చర్యలు తీసుకోవాలని. నష్ట పోయిన విద్యార్థులకు కేంద్రం తగు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. తుంగతుర్తి పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో బి.ఆర్.ఎస్ నాయకులు ఉప్పల నాగమల్లు మాజీ సర్పంచ్ యాకు నాయక్ పూర్ణ నాయక్. రాములు నాయక్. నల్లబెల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్

**అర్వపల్లి మే 14 మన సాక్షి**



మండల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం స్థానిక తాసిల్దార్ భాషాపాక శ్రీకాంత్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.

రైతులకు ఎక్కడ ఇబ్బంది లేకుండా కొనుగోలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

ప్రతిరోజు ధాన్యం దిగుమతి చేసుకునే మిల్లుల యజమానులను కలిసి మాట్లాడుతున్నట్లు తెలిపారు. వారం 10 రోజులలో పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తామని అన్నారు. లారీలు దిగుమతి కాకపోవడంతో ధాన్యం బస్తాలకు కాళీ లారీలు రావడం ఆలస్యం అవుతున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయి మండల స్థాయి అధికారులు అందరూ కూడా పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకెపి నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు. మండల పరిధిలోని అన్ని కేంద్రాలలో కూడా లారీలు పంపించాలని తాసిల్దార్ కు రైతులు మొరపెట్టుకున్నారు.

# తాళ్ల మల్కాపురంలో పి టి ఏ సమావేశం

**గరిడేపల్లి మే 15 మనసాక్షి**



మండల పరిధిలోని తాళ్ల మల్కాపురం యుపిఎస్ పాఠశాలలో తల్లిదండ్రులు పిల్లల సమావేశంలో ప్రధాన ఉపాధ్యాయులు సర్పంచ్ పాల్గొని, పేద,మధ్యతరగతి కుటుంబాలకు చదువులు భారంగా మారుతున్న నేటి రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తాళ్ల మల్కాపురం గ్రామ సర్పంచ్ కుర్రి.మహేష్ అన్నారు. మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల తాళ్ల మల్కాపురం లో నిర్వహించిన ౹ూూ సమావేశం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయవలసిన బాధ్యత గ్రామంలో ప్రతి ఒక్కరిపై ఉన్నదని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు,నూకల సైదిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలోఈదుల వెంట ప్రదర్శన నిర్వహించారు, కార్యక్రమంలో,పాఠశాల చైర్మన్ కోట సంతోష - వీరస్వామి, ఉపాధ్యాయులు కోట రంగయ్య, కే వీరస్వామి, వీరారెడ్డి, శంకర్ రియు విద్యార్థుల గ్రామ పెద్దలు యువకులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

## రైతులు ఇబ్బందులు పడకుండా ప్రతి ఒక్కరు సహకరించాలి.

## రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్లగొండ, మే 14, మన సాక్షి**



గురువారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్లో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా ధాన్యం సేకరణ సమీక్షలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఇప్పటి వరకు నల్గొండ జిల్లా వ్యాప్తంగా 67% దాన్యం సేకరణ పూర్తయినట్లు తెలిపారు. ఈ రబీలో దాన్యం ఎక్కువగా పండిన దృష్ట్యా అంతే కాక ధాన్యం ఒకేసారి మార్కెట్ కు రావడం వల్ల లారీలు, హమాలీ తదితర సమస్యలు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. అంతేకాక యాసంగి సీజన్లో గాలి దుమారం ఎక్కువగా ఉంటుందని, దానివల్ల రైతులు ఇబ్బంది పడేందుకు అవకాశం ఉందని అన్నారు. గత సీజన్లో కొన్న దాన్యం గోదాములలో ఉండటం వల్ల ప్రస్తుత ధాన్యాన్ని నిలువ ఉంచుకునేందుకు స్థల భావం వల్ల మిల్లర్లకు ఇబ్బందిగా ఉందని, అయినప్పటికీ ఎన్ని ఇబ్బందులు వచ్చినా మిల్లర్లు కూడా రైతులను కాపాడాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో పూర్తిగా ప్రభుత్వానికి సహకరించాలని, మిల్లుల వద్ద ధాన్యాన్ని దించుకోవడం వేగవంతం చేయాలని కోరారు. రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ రబీ ధాన్యం కొనుగోలను వేగవంతం చేసే ఉద్దేశంతో ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు .రాష్ట్ర ప్రభుత్వం 22 వేల కోట్ల రూపాయలను వెచ్చించి యాసంగి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నదని చెప్పారు. 65 లక్షల ఎకరాలలో వరి విస్తీర్ణం ఉండగా, 140 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం యాసంగిలో దిగుబడి వచ్చినట్లు తెలిపారు. దాన్యం సేకరణలో రాష్ట్ర వ్యాప్తంగా 1800 మిల్లులు పాల్గొంటున్నాయని ,8575 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, 32 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేసి 4800 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేశామని, రాష్ట్రంలో 11500 వాహనాలు ధాన్యం కొనుగోలుకు వినియోగిస్తున్నామని చెప్పారు.



రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, షెడ్యూల్ తెగల సంక్షేమ శాఖ మంత్రి ,జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఒక సమయాన్ని నిర్దేశించుకుని ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు .

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యం మొత్తాన్ని ప్రభుత్వమే కొంటున్నదని తెలిపారు. ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందిస్తూ ఇటు రైతులకు, అటు ప్రజలకు ఉపయోగపడుతున్నదని, రాష్ట్ర ప్రభుత్వం 22 వేల కోట్ల రూపాయలను అప్పుగా తెచ్చి దాన్యం సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ , యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ లు ఆయా జిల్లాల వారీగా ధాన్యం సేకరణ వివరాలను సమావేశానికి తెలియజేశారు. ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ,దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ,ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం, కోటిరెడ్డి, శంకర్ నాయక్,డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ,నల్గొండ నగర కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, రైతు కమిషన్ సభ్యులు,మూడు జిల్లాల ఎస్ పి లు,మార్కెట్ కమిటీ చైర్మన్ లు ,మున్సిపల్ చైర్మన్లు, తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

**దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



**చింతపల్లి. మే 14 మనసాక్షి..**

ప్రతి ఒక్కరు అభయాంజనేయ స్వామి అనుగ్రహం పొందాలి అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్, బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనవత్ కిషన్ నాయక్ లు అన్నారు.గురువారం దేవరకొండ మండలం గన్యానాయక్ తండాలో శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ నేనావత్ కిషన్ నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ......ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి అని దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని వారు తెలిపారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అనివారు అన్నారు అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ను, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ కిషన్ నాయకును ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా శాలువాలతో సన్మానించి తీర్థ ప్రసాదం అందజేశారు..ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు లో రెడ్డి, స్థానిక సర్పంచ్ నేనావత్ గోపాల్ నాయక్, రామావత్ తులిసీరామ్,, నేనావత్ నగేష్, బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామ పెద్దలు ఆంజనేయ స్వామి భక్తులు,తదితరులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఆపన్న హస్తం

**శేరిలింగంపల్లి 14 మే మన సాక్షి**

నిరుపేదలకు ఆపన్న హస్తంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా 41 మంది లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.15,37,500/- పది హేను లక్షల ముపై ఏడు వేల ఐదు వందల రూపాయల ఆర్థిక సహాయానికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే గాంధీ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు, నాయకులు నాయినేనీ చంద్రకాంత్ రావు ,చంద్రమోహన్ సాగర్,నవీన్ రెడ్డి, రవి ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ ప్రారంభం

**శేరిలింగంపల్లి 14 మే మన సాక్షి**



రోజు వ్యాయాయం చేస్తేనే ఆరోగ్యంగా ఉంటామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. సోమవారం హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ లో రూ.26 లక్షల 20 వేల రూపాయల అంచనావ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను ఎమ్మెల్యే గాంధీ,మాజీ కార్పొరేటర్, టిపిసిసి జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్లు ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకే ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేస్తుందని ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు తమ దైనందిన జీవితంలో వ్యాయామం నిత్యకృత్తంగా మార్చుకోవాలని సూచించారు.రాబోయే రోజులలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మరిన్ని కాలనీ లలో ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేసి, ప్రజలకు మంచి ఆరోగ్యాన్ని అందించే దిశగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.కార్యక్రమంలో ఇంద్రా రెడ్డి ఆల్విన్ కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ విగ్నేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ పెద్ది రెడ్డి, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ కిషన్, ట్రెజరర్ సాంబశివ రెడ్డి, లీగల్ సెక్రెటరీ వేణు గోపాల్, కల్చరల్ సెక్రటరీ నర్సింలు మరియు నాయకులు , కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనాధ శవానికి ఎండీఆర్ ఫౌండేషన్ అంతక్రియలు

**పటాన్చేరు, మే 14/(మనసాక్షి):**



సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం తెల్లాపూర్ జీఎచ్ఎంసి డివిజన్ ఉస్మాన్ నగర్ సమీపంలో గుర్తుతెలియని యువకుడు మరణించగా, అతని కుటుంబ సభ్యుల వివరాలు దొరకకపోవడంతో మానవత్వంతో ముందుకు వచ్చిన ఎండీఆర్ ఫౌండేషన్ అతనికి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించింది.అనాధ శవం అని సమాజం పిలిచినా మన కుటుంబ సభ్యుడు అన్న భావంతో చివరి వీడ్కోలు ఇవ్వడం మనం చేసే నిజమైన సేవ ప్రతి మనిషి చివరి ప్రయాణం గౌరవంగా సాగాలి అనే సామాజిక బాధ్యతతో ఎండీఆర్ ఫౌండేషన్ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని స్థానికులు ఫౌండేషన్ ను ప్రశంసిస్తున్నారు.చివరి క్షణాల్లో తోడుగా ఎవరూ లేకపోయినా, అతని చివరి ప్రయాణానికి ఎండిఆర్ ఫౌండేషన్ ప్రేమ తోడైంది. మానవత్వంలో సమాజ సేవలో ముందుకు సాగుతున్న ఎండీఆర్ ఫౌండేషన్ సేవలకు ఎన్నో అవార్డులను ప్రశంసలను అందుకుంది. ఆపత్కాలంలో ముందుండి ప్రతి పేదవాడికి గుండె చప్పుడు లాంటిది ఎండీఆర్ ఫౌండేషన్ అని ఫౌండేషన్ నిర్వాహకులు మధు తెలియజేశారు.

# పిల్లల చదువులో తల్లిదండ్రులదే కీలక పాత్ర

**కంగ్టి,మే, 14, మన సాక్షి :-**



పిల్లలు ఉన్నత స్థాయి చదువుల్లో రాణించాలంటే తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమని ఎంఈవో రహీమొద్దీన్ అన్నారు. కంగ్టి మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలలో విద్యాబోధన ఎలా సాగుతోంది, పిల్లలు ఎలా చదువుతున్నారు అనే విషయాలను తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన ప్రభుత్వ పాఠశాలలో ఉంటుందని, విద్యార్థులు రాపౌట్స్ అవకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని ఎంఈఓ సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శైలజా కులకర్ణి, ఉపాధ్యాయులు కిఫాయత్ అలీ, యశ్వంత్, మాజీ జడ్పిటిసి సర్దార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ బాలాజీ హుండీ లెక్కింపు

**మేడ్చల్ మల్కాజిగిరి మే 15 మన సాక్షి**



అల్వాల్ శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో భక్తులు హుండీలలో సమర్పించిన కానుకలను దేవాదాయశాఖ పరిశీలకులు కే. మోహన్ రెడ్డి పర్యవేక్షణ లో బుధవారం విప్పి లెక్కించగా 3,43,920/- రూ ల ఆదాయం రావడం జరిగినది. ఇట్టి ఆదాయం మూడున్నర నెలలకు గాను వచ్చిందని ఆలయ ఈఓ మఠం వీరేశం తెలిపారు. ఈ హుండీల లెక్కింపు నందు ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ రాజా సంజయ్ గోపాల్ సైంచర్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వెంకట్ రాం రెడ్డి, బి.వి. రామచందర్ రావు, వెంకటేష్ గౌడ్, శారద, విజయ లక్ష్మి, సుమతి రెడ్డి, రవి కుమార్, స్థానిక భక్తులు శివరామకృష్ణ, నిర్మల, శ్రీవాణి, సావిత్రి, సునీత, రాధ, నాగేశ్వర రావు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కంగ్టిలో ప్రారంభమైన బడిబాట

**కంగ్టి, మే 14, మన సాక్ష :-**




సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన కంగ్టి , తడ్కల్ గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారి రహీముద్దీన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి గ్రామాల్లో అవగాహన ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడిఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలని, సర్కారు బడిలోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శైలజ కులకర్ణి , ఉపాధ్యాయులు కిఫాయత్ అలీ, సుదర్శన్, హేమ సుందర్, యాదయ్య , విద్యార్థులు తల్లిదండ్రులు ఉన్నారు.

# రోడ్డు విస్తరణ పనులు సకాలంలో పూర్తిచేసేనా..

## ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు.

**తుంగతుర్తి మన సాక్షి మే 14.**



తుంగతుర్తి మండల పరిధిలోని జాతీయ రహదారి వెంబడి 365 నుంచి రావులపల్లి ఎక్స్ రోడ్డు సమీపంలోని మేలు వరకు ఉన్న రోడ్డు ప్రస్తుతం ప్రయాణికులకు నరకయాదంగా మారింది సుమారు 9.6 కిలోమీటర్ల మేడ ఉన్న ఈ రోడ్డు పూర్తిగా కావడంతో ద్విచక్ర వాహనదారులు పాదాచారాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఈ మార్గంలో ప్రయాణం అంటేనే జనం దెంగుతున్నారు రోడ్డు విస్తరణ పనులు పూర్తవుతాయని ఆశించిన ప్రజలకు నిరాశ మిగిలింది. గతంలో కూడా కొన్ని మండలాలలో ఇదే కాంట్రాక్టర్ బిల్లులు రావడంలేదని కొన్ని నెలలు గడిచిన సంవత్సరాలు గడిచిన పనులు చేయకుండా ఆపివేసిన సంగతి అధికారులకు నాయకులకు తెలిసినప్పటికీ మరల ఆయనకే తుంగతుర్తి మండలంలోని ఈ ఆర్ అండ్ బి రోడ్డు ఇవ్వడం ఏమిటని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వాలు మారిన మారని పరిస్థితి.. ఈ రోడ్డు ప్రాముఖ్యతను గుర్తించిన గత ప్రభుత్వ నిర్లక్ష్యం పనుల కోసం నిధులు కేటాయించింది అప్పటి ఎమ్మెల్యే గాదరి కిషోర్ పనులకు శంకుస్థాపన చేసినప్పటికీ ఎన్నికల కారణంగా పనులు ముందుకు సాగలేదు ప్రభుత్వం మారిన తర్వాత ప్రస్తుత శాసనసభ్యులు మండల కూడా ఈ వనరులకు తిరిగి శంకుస్థాపన చేశారు అయితే శంకుస్థాపన జరిగిన రెండేళ్లు గడుస్తున్న నేటికి పనులు పూర్తికాక పోవడంపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

నిధుల కొరతతో నిలిచిన పనులు అని కాంట్రాక్టర్ చెబుతున్నాడు. ఈ రోడ్డు విస్తరణ కోసం ప్రభుత్వం 20 కోట్లు నిధులను కేటాయించింది పనులను ప్రారంభించిన కాంట్రాక్టర్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించడంతోపాటు అక్కడక్కడ మోరీలను నిర్మాణం చేశారు అయితే ఇప్పటివరకు చేసిన పనులకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఒక రూపాయి కూడా బిల్లు రాకపోవడంతో కాంట్రాక్టర్ పనులను అర్ధాంతరంగా హెల్ప్ చేశారు. బిల్లులు వచ్చే పరిస్థితి లేక ముందుకు సాగే పరిస్థితి కనిపించడం లేదని అధికారులు కూడా స్పష్టంగా తెలియపరుస్తున్నారు.

అధికారుల సర్వ కోసం ప్రభుత్వం నిరీక్షణ.. రోడ్డు మధ్యలో తవ్విన గుంతలు అసంపూర్తిగా ఉన్న మోరీలు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అధికారుల నిర్లక్ష్యం నిధుల విడుదలపై జాప్యం వలన సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే నిధులను కొన్ని విడుదల చేసి కాంట్రాక్టర్ తో మాట్లాడి పనులు మొదలు పెట్టాలని వచ్చేది వర్షాకాలం ఇక తర్వాత పనులు జరగవని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఆర్ అండ్ బి ఏ ఈ యుగంధర్ వివరణ.. రోడ్డు నిర్మాణ పనుల కోసం ప్రభుత్వం 20 కోట్లు కేటాయించింది కాంట్రాక్టర్ కొంతమేర పనులు చేశారు కానీ నిధులు రాకపోవడంతో రోడ్డు పనులు నిలిపివేశారు ప్రభుత్వం నిధులు విడుదల చేయగానే రోడ్డు పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

# ఇది రైతు ప్రభుత్వం కాదు రైతు వ్యతిరేక ప్రభుత్వం

## ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలి.

**తుంగతుర్తి మన సాక్షి మే 14.**



తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోనితిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో ఐకెపి సెంటర్ అధికారులు వ్యవసాయ మార్కెట్ అధికారులపై తక్షణమే చర్య తీసు కోవావ లి అని సిపిఎం సీనియర్ నాయకులు కడం .లింగయ్య మాట్లాడుతూ. తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ గత నాలుగు రోజుల నుండి సెలవు ప్రకటించడం వల్ల అనేక ఇబ్బందు లు పడుతూ నాలుగైదు రోజుల నుండి వ్యవసాయ మార్కెట్ బందు చేయడం వల్ల దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారు ధాన్యం పోసి నెలలు గడుస్తున్నా కొన్నివేల బస్తాలు ధాన్యం కాంటాలు కాక రైతులు ఇబ్బంది పడుతున్నారు లారీలు రావటం లేదు అందుకే కాంటాలు వేయడం లేదు. మార్కెట్ స్థలం సరిపోక సెలవు ప్రకటించిన మనిషి యజమానియం చెప్తా ఉంది కానీ వ్యవసాయ మార్కెట్ సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్ల అధికారుల సవినయ లోపం వల్ల కమిషన్ మరియు ఖరీదారులు అధికారులు వీరందరూ కుమ్మక్కై వారికి ఇష్టం వచ్చిన రీతిలో వ్యవసాయ మార్కెట్ నడుస్తుంది ఒక దిక్కు రైతులు ఐకెపి సెంటర్లో పోద్దామంటే కాంటాలు కావు మార్కెట్కు తీసుకొద్దాం అంటే సెలవు ప్రకటించింది . కాలం నెత్తిపీడికి రావడం వాతావరణ శాఖ జిల్లాలలో వర్షాలు పడవచ్చని చెప్పడంతో రైతులలో వణుకు పుడుతుంది అటు కాంటాలు కాక ఇటు ఎండను తట్టుకోలేక సోమశిల పోతున్న రైతులు చుక్క నీరు తాగి వారి ధాన్యం ఆరబోస్తే నెల రోజులు దాటిన కాంటాలు పెట్టి ఎగుమతి చేసుకోవడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు ఏదో జిల్లా అధికారులు పై మాటలకు చెపుతున్నారు కానీ పనులు కావడం లేదు అసమర్థ అధికారులు ప్రజాప్రతినిధులు అని చురకలు వేశారు. అతలాకుతలం చేసే పరిస్థితి ఉన్నదిపోసిన ధాన్యాన్ని అమ్ముకోవడం కోసం ఎన్ని ఇబ్బందులు పడుతున్న రైతులను పట్టించుకునే వారు లేరు మార్కెట్ సంబంధిత అధికారులు రైతుల సమస్యను అర్థం చేసుకొని తక్షణమే మార్కెట్ నడిపించాలని జి.ఎం.పి.ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య డిమాండ్ చేశారు. ఇప్పటికే అనేక చోట్ల రైతులు రోడ్లమీద రాస్తారోకోలు ధర్నాలు చేస్తా ఉండు ఒకపక్క అధికారులు వచ్చి లారీలు ఉన్నాయి రైతులకు ఐకెపి సెంటర్ లో కానీ మార్కెట్ యార్డులో కానీ ఇటు మొక్కజొన్న రైతులకు కానీ వడ్ల రైతుల కానీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు వాగ్దానం చేస్తూఉన్నారు. కానీ మండలంలో ఉన్నటువంటి ఐకెపి నడిపే అధికారులు మార్కెట్ యాజమాన్యం ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నటువంటి అధికారులపై సంబంధిత అధికారులు తక్షణమే చర్య తీసుకోవాలని జిఎంపిఎస్ సూర్యపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. లేనియెడల రైతులతో మెయిన్ రోడ్డు పై నిరసన తెలుపుతామని హెచ్చరించారు.

# వార్డు సమస్యల పరిష్కారానికి కృషి

## తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

**రామసముద్రం మే 14 మనసాక్షి**




రాజంపేట పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని వార్డులో సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేస్తానని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.గురువారం రాజంపేట పట్టణం,జానీ బాషాపురం 12వ వార్డు నందు పర్యటిస్తూ"ఇంటింటికి తెలుగుదేశం వీధి బాట"కార్యక్రమాన్నికీ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి చమర్తి జగన్ మోహన్ రాజు పర్యటించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ వార్డులో పేరుకుపోయిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

అదేవిధంగా ఆయన మాట్లాడుతూ వార్డులోని స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి జగన్ మోహన్ రాజు గారు తెలుసుకున్నారు.అనంతరం డ్రైనేజ్ వీధి దీపాలు త్రాగునీరు రోడ్లు పారిశుద్ధ్య సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.సచివాలయ సిబ్బందితో పలు విషయాలు మాట్లాడిన చమర్తి అనంతరం స్థానిక పార్టీ నియోజకవర్గ కార్యాలయం నందు మున్సిపల్ 28,29,01 వార్డుల సచివాలయ సిబ్బంది అభివృద్ధి సంక్షేమ పథకాలపై చమర్తి జగన్ మోహన్ రాజు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందికి చమర్తి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల నిర్లక్ష్యం వహించొద్దని, ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు చేరాలని,హౌసింగ్ సంబంధిత సమస్యలను పరిష్కరించాలని ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించొద్దని

హెచ్చరించారు.స్థానిక

నాయకులతో సమన్వయం చేసుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేయాలని చమర్తి జగన్ మోహన్ రాజు అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ గుల్జార్ భాష,రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సి సుధాకర్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఇడిమడకల కుమార్ పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు కౌన్సిలర్ మీసాల వెంకటసుబ్బయ్య గుగ్గిళ్ళ చంద్రమౌళి రాజేష్ జానీ భాషమాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి ఎస్కే కరీం ప్రముఖ డాక్టర్ నవీన్ కుమార్ మండల క్లస్టర్ ఇంచార్జ్ దగ్గుబాటి వెంకటేశ్వర్లు,యూనిట్ ఇంచార్జ్ మహమ్మద్ అలీ కౌన్సిలర్లువార్డు అధ్యక్షులు షేక్ పీరు సాహెబ్ అంజిబాబు ఆచారి సయ్యద్ ఇస్మాయిల్ తదితరులు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# గణేష్ గడ్డ దేవాలయం అభివృద్ధికి కృషి..

## ఆగస్టు 16న గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయం రాజ గోపురాల ప్రారంభోత్సవం..

## పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..

**పటాన్చెరు, మే 14/(మనసాక్షి) :**



పటాన్చెరు నియోజకవర్గంలోని గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక దేవాలయం ఆవరణలో నిర్మించిన మూడు రాజగోపురాలను ఆగస్టు 16వ తేదీన ప్రారంభించబోతున్నట్లు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అదే రోజు ఆలయ శిఖర ప్రతిష్టాపన సైతం నిర్వహించబోతున్నట్లు తెలిపారు. గురువారం ఉదయం గణేష్ గడ్డ దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పాలక వర్గం, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రముఖులు, ఆలయ ధర్మకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు,అధికారులతో కలిసి ఆలయ అభివృద్ధి పై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడికి నాలుగు వైపుల నిర్మిస్తున్న రాజ గోపురాల నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఒక కోటి 50 లక్షల రూపాయల సొంత నిధులతో వీటిని నిర్మించినట్లు తెలిపారు. ఆలయంలో నిర్మిస్తున్న సాలహారం పనులు మందకొడిగా కొనసాగడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. పనుల్లో వేగం పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆలయ పురోహితులు, పాలకవర్గం సూచనలతో ప్రారంభోత్సవ తేదీని నిర్ణయించినట్లు తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా గుడిని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఆలయానికి అదనపు ఆదాయం అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్ హరిప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీపీలు గాయత్రి పాండు, శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కృష్ణ యాదవ్, నరసింహారెడ్డి, వెంకన్న, స్థానిక కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి లావణ్య, ఆలయ కమిటీ డైరెక్టర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

